


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 63 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం 26 నవంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-

## బ్రిటన్‌ను వీడిన ప్రపంచ కుబేరుడు... కారణం ఇదే!



**బ్రిటన్‌కు వీడ్కోలు పలికిన ఉక్కు దిగ్గజం లక్ష్మీ మిట్టల్**
**30 ఏళ్ల తర్వాత స్విట్జర్లాండ్‌కు మారిన నివాసం**
**బ్రిటన్‌లో 8వ అత్యంత ధనవంతుడిగా గుర్తింపు పొందిన మిట్టల్**

**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత సంతతికి చెందిన ఉక్కు దిగ్గజం, బిలియనీర్ లక్ష్మీ నివాస్ మిట్టల్ దాదాపు మూడు దశాబ్దాల తర్వాత బ్రిటన్‌కు వీడ్కోలు పలికారు. 1995 నుంచి లండన్‌లో నివసిస్తున్న ఆయన తన నివాసాన్ని స్విట్జర్లాండ్‌కు మార్చారు. యూకే ప్రభుత్వం వారసత్వ పన్ను విధానంలో తీసుకురానున్న మార్పులే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. 'సండే టైమ్స్ రిచ్ లిస్ట్' 2025 ప్రకారం లక్ష్మీ మిట్టల్ సంపద విలువ 15.4 బిలియన్ పౌండ్లు. ఈ సంపదతో ఆయన యూకేలో 8వ అత్యంత

▶ మిగతా 2లో

## గంజాయి రవాణాపై కట్టుదిట్టమైన చర్య



- 20.860 కిలోల గంజాయి స్వాధీనం
- కేసు వివరాలు వెల్లడించిన నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాసరావు

**నరసన్నపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నరసన్నపేట మండలం మడపం టోల్‌ప్లాజా వద్ద మంగళవారం నరసన్నపేట పోలీసులు వాహనాలు తనిఖీలు సమయంలో నిందితుడు షేక్ రియాజ్ అహ్మద్ (మండి మొహల్లా, మైసూర్) గంజాయి రవాణా చేస్తుండగా ఎస్సై నరసన్నపేట వారి బృందం అదుపులోకి తీసుమ కున్నారు.నిందితుడు ఒడిశా బరంపురం ప్రాంతం నుండి 20 కేజీలకు పైగా గంజాయి ఒక లక్ష రూపాయలకు కొనుగోలు చేసి,కర్ణాటకలోని హుబ్బాళి ప్రాంతానికి విక్రయించడానికి తీసుకువెళ్తుండగా

▶ మిగతా 2లో



## అన్ని హాస్టళ్ళలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు





- ప్రతి విద్యార్థి బ్లడ్ శాంపిల్స్...
- ప్రతి హాస్టల్లో వాటర్ శాంపిల్స్ తీసుకోండి
- విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా కౌన్సిలింగ్ ఇప్పించాలి
- సంక్షేమ శాఖలకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూం
- సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధ్యం, తాగునీటి వసతిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లల్లో తనిఖీలను మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు తమ విధి నిర్వహణలో భాగంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు... రెసిడెన్షియల్ స్కూళ్లల్లోని నీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఇతర సదుపాయాలపై మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధ్యం నూటికి నూరు శాతం నిర్వహించాలి. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదు. ఇటీవల కాలంలో హాస్టళ్లల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావృతమైతే... ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదు... నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. 20 శాతం హాస్టళ్లల్లో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ.40 కోట్లు విడుదల చేస్తాం. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం వల్ల ఇవన్నీ జరిగాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ... ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. హాస్టళ్లలోని 4.17 లక్షల మంది విద్యార్థుల రక్త నమూనాలు

▶ మిగతా 2లో

గ్రామ సచివాలయాల నిర్మాణం, ఉద్యోగుల

## పదోన్నతులపై అధ్యయనం

- మార్చి నాటికి నివేదిక రూపొందించాలి
- సచివాలయ సిబ్బంది పదోన్నతులపై మంత్రుల బృందం, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామ సచివాలయాల పని తీరు, ఆ వ్యవస్థ నిర్మాణంపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సూచించారు. గ్రామ స్థాయిలో వివిధ శాఖల నిర్మాణం, సచివాలయం ఉద్యోగులను ఆయా శాఖలకు ఎలా అనుసంధానించాలి అనే అంశంపైనా కూలంకషంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మంత్రుల బృందంతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరి నారాయణ, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,

## గ్రహాంతర వాసుల గుట్టు విప్పే భారీ టెలీస్కోప్

భారత దేశ భాగస్వామ్యంతో జపాన్ నిర్మాణం
30 మీటర్ల ప్రైమరీ మిర్రర్ సహా మొత్తం 500ల మిర్రర్లతో ఏర్పాటు
విశ్వ రహస్యాలపై పరిశోధనలో సరికొత్త ముందడుగు

3

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ

## ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం



హోం మంత్రి వంగలపూడి అనిత

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో కృషి చేస్తున్నదని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలోని కార్యాలయంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ ఐపీఎస్, స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్ ఐపీఎస్, పీటీవో ఎస్పీతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికా రులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలోని

▶ మిగతా 2లో

డిసెంబరు 6 నుంచి అమెరికాలో

## నారా లోకేశ్ పర్యటన...

ఎనిమది వేల మందితో భారీ సభ!
ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
డల్లాస్‌లో ప్రవాసాంధ్రులతో భారీ సమావేశం
వివిధ నగరాల్లో పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యే అవకాశం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ఆయన అమెరికాలో

▶ మిగతా 2లో

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. దిల్లీలో కేంద్ర మంత్రిని.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి మరియు రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్ మరియు శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని

▶ మిగతా 2లో

## రాష్ట్రంలోని పత్తి రైతులకు పూర్తి భరోసా..

సీసీఐ నిబంధనల సడలింపులపై కేంద్రంతో చర్చలు వేగవంతం
పేరేచెర్ల, సత్తెనపల్లి సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**పల్నాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని పత్తి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి మంగళవారం పేరేచెర్ల, సత్తెనపల్లి లోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, రైతుల

▶ మిగతా 2లో

## కరెంట్ చార్జీల పెంపు లేదు..

తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..



**న్యూఢిల్లీ/అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. జీహెచ్ఎంసీ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం ఓఆర్ఆర్ వెంట ఉన్న 27 మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేస్తూ మహానగరాన్ని మరింతగా విస్తరించింది. మరోవైపు విద్యుత్ రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి, మూడో డిస్కం ఏర్పాటు, అండర్‌గ్రౌండ్ కేబుల్ సిస్టమ్, కొత్త పవర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన సుదీర్ఘ క్యాబినెట్

▶ మిగతా 2లో

## ప్రవాసాంధ్రుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**న్యూఢిల్లీ/అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** మయన్మార్ సైబర్ క్రైమ్ ముఠాల చెర నుండి విముక్తి పొంది, స్వదేశానికి తిరిగివచ్చిన భారతీయులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భరోసా కల్పించిందని, మయన్మార్ నుండి 370 మంది భారతీయులతో కూడిన మూడు ప్రత్యేక విమానాలు ఢిల్లీ చేరుకోగా, అందులో ఆంధ్రపదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన 43 మంది బాధితులను స్వస్థలాలకు చేర్చామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

▶ మిగతా 2లో

# మూడు కొత్త జిల్లాలకు గ్రీన్ సిగ్నల్

**రాష్ట్రంలో 26 నుంచి 29కి పెరగనున్న జిల్లాల సంఖ్య – త్వరలో పోలవరం, మార్కాపురం, మదనపల్లె జిల్లాల ఏర్పాటు**

**జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ సిఫార్సుకు సీఎం చంద్రబాబు ఆమోదం – కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు– అనంతరం నోటిఫికేషన్**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదాన్ని తెలియచేశారు. మార్కాపురం, మదనపల్లె జిల్లాలు, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు సీఎం నిర్ణయించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సీఎం ఈ మార్పు చేర్పులకు ఆమోదాన్ని తెలియచేశారు. ఈ నిర్ణయంతో మొత్తంగా రాష్ట్రంలో 29 జిల్లాలు ఏర్పడనున్నాయి. అలాగే కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

### మూడు జిల్లాల భౌగోళిక స్వరూపం ఇలా

పోలవరం జిల్లా: రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్ లో రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్ లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. రంపచోడవరం కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే పోలవరం జిల్లాలో 3.49 లక్షల జనాభా ఉంది.

**మార్కాపురం జిల్లా :** యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్ లోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు,తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్ లోని హనుమంతుని పాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాల్లో ఉండనున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లా ఏర్పాటు కానుంది.

**మదనపల్లి జిల్లా:** మదనపల్లి, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లోని మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా మదనపల్లి జిల్లా ఏర్పాటు కానుంది. మదనపల్లి రెవెన్యూ డివిజన్ లోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకల చెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీ సముద్రం, బీరొంగి కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు, అలాగే పీలేరు డివిజన్ లోని సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారి పల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉండనున్నాయి. మొత్తం 11.05 లక్షల జనాభాతో కొత్త జిల్లా ఏర్పడనుంది.

### రెవెన్యూ డివిజన్లలో మార్పు చేర్పులివీ

శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్‌లోని నందిగాం మండలాన్ని టెక్కలి డివిజన్ లో కలిపేందుకు మంత్రుల కమిటీ చేసిన సిఫార్సుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావు పేట– యలమంచిలి నియోజకవర్గాల్లోని మండలాలతో కొత్తగా నక్కపల్లి రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాకినాడ డివిజన్ లోని సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్ లో విలీనం చేసేందుకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, మండలాలను రాజమహేంద్రవరం డివిజన్ లో కలపాలని నిర్ణయం తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలాన్ని ఇక నుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చనున్నారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. దీంతో పాటు అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని మండలాలను కలుపుతూ కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం కనిగిరి రెవెన్యూ డివిజన్ లో ఉన్న మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు రెవెన్యూ డివిజన్ లో కలపనున్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురంలను తిరుపతి జిల్లా గూడురు డివిజన్ లో విలీనం చేయనున్నారు. పలమనేరు డివిజన్‌లోని బంగారుపాళ్యంను చిత్తూరు డివిజన్ లో కలుపనున్నారు. సదుం, సోమల, పీలేరు, గుర్రం కొండ, కలకడ, కేబీ పల్లి, కలికిరి, వాల్మీకి పురం మండలాలతో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. పలమనేరు డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్ లో విలీనం చేయనున్నారు. కడప జిల్లాలోని ఒంటిమిట్ట, సిద్ధవటంలను రాజంపేట రెవెన్యూ డివిజన్ లో కలపనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిరను కొత్త రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయనున్నారు. కదిరి డివిజన్ లోని ఆమడగూరు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ లో విలీనం చేయనున్నారు. పుట్టపర్తి డివిజన్ లో ఉన్న గోరంట్ల మండలాన్ని పెనుకొండ డివిజన్ లో కలపనున్నారు. నంద్యాల జిల్లా డోన్ రెవన్యూ డివిజన్ లోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల నంద్యాల డివిజన్ లోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది.

### 9 జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు

మంత్రుల కమిటీ సిఫార్సులతో కొత్తగా ఏర్పాటు చేసే జిల్లాలు, రెవెన్యూ డివిజన్లతో ప్రస్తుతం ఉన్న 17 జిల్లాల్లో మార్పు చేర్పులు చోటు చేసుకున్నాయి. మిగతా 9 జిల్లాలు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. మంత్రుల కమిటీ చేసిన ఈ ప్రతిపాదనలు వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. మంత్రివర్గం ఆమోదం అనంతరం కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల మార్పు చేర్పులపై అధికారిక నోటిఫికేషన విడుదల కానుంది.

# రాష్ట్రంలోని పత్తి రైతులకు పూర్తి భరోసా..

సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పత్తి తేమశాతం నమోదుతో పాటు, కొనుగోలు విధానం, యాప్ సమస్యలు, ఎల్1 నుండి ఎల్4 గ్రేడింగ్ సమస్యలపై వివరంగా పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రతి కిలో పత్తి కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం పత్తి రైతులకు పలు కష్టాలు వర్షాలు, దిగుబడి తగ్గడం, సీసీఐ కఠిన నిబంధనలు రూపంలో వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 5 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. దాదాపు 8 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బతింది. దిగుబడి తగ్గిన రైతులకు పైగా సీసీఐ అనేక కఠిన నిబంధనలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పెరిగాయి. ముఖ్యంగా కొత్తగా అమలు చేస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 గ్రేడింగ్ విధానం రైతులకు పెద్ద భారమవుతోంది. పంటే నష్టపోయింది. దానిపై ఇంకా నిబంధనలు పెట్టడం సరైంది కాదు. రైతులకు అన్యాయం జరగకుండా అన్ని నియమాలను పునఃసమీక్షించాలని కొద్ది రోజుల క్రితమే కేంద్రాన్ని కోరామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### కేంద్ర ప్రభుత్వంతో చర్చలు, డిసెంబర్ 1 నుండి అదనపు కొనుగోలు కేంద్రాలు

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్ లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా వివరించారు. కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి, సీసీఐ చైర్మన్, ఎండీతో నేరుగా మాట్లాడి పత్తి కొనుగోలు నిబంధనల సడలింపులు చేయాలని కోరినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్రమంత్రి స్థాయిలో మాట్లాడి, ఒకసారి ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించిన తర్వాత రైతుకు కొత్త నిబంధనలు పెట్టే అవకాశం ఉండకూడదు అంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మిల్లులతో పాటు అదనంగా మరిన్ని మిల్లులు తక్షణం ఓపెన్ చేయండి అని సీసీఐ ఎండీకి కేంద్ర మంత్రి రామ్మోహన్ కోరడంతో కొనుగోలు వేగవంతానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, ప్రతిస్పందనగా సీసీఐ ఎండీ నుంచి డిసెంబర్ 1 నుంచి అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ చేస్తాం అన్న హామీ ఇచ్చటినట్లు తెలిపారు. పేరేచెర్ల సెంటర్‌లో ఒక మిల్ అదనంగా, సత్తెనపల్లిలో అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ కానున్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరం తడిసిన పత్తి కారణంగా తేమ శాతం పెరగడంతో, 12% నుండి 18% వరకు తేమ ఉన్న పత్తిని కూడా సీసీఐ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు, ప్రతి రైతుకి న్యాయం జరుగుతుందనే పూర్తి హామీ ఇచ్చారు. పత్తి విక్రయం కోసం ఎవరూ ఇబ్బంది పడకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నారు. రైతులు కూడా నాణ్యమైన పంటలు పండించాలి, డిమాండ్ ఉన్న పంటల వైపు ముందుగా ప్రణాళికతో వెళ్లాలి అని సూచించారు.

### రైతుల అభివృద్ధే లక్ష్యం... జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు

బడ్జెట్ లో మద్ధతు ధరల కోసం 300 కోట్లు కేటాయించామని, కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో 1000 కోట్ల మద్దతు ధరల కోసం ఖర్చు చేసామని విషయాన్ని పులివెందుల ఎమ్మెల్యే జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇప్పటికైనా జగన్ పొలిటికల్ డ్రామాలు ఆపాలని హితవు పలికారు. జగన్ చేసే పిచ్చి పనులకు, మాట్లాడే పిచ్చి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరని, ఆయన దుకాణం సర్దే టైం దగ్గర పడిందని ఎద్దేవా చేశారు. గతంలో రైతులకు మద్ధతుగా కోకో, మామిడి,పొగాకు,ఉల్లి, టమోటా, పంటలకు మద్ధతు ధరను అందించి రైతన్నలను ఆదుకున్నామన్న విషయాన్ని జగన్ పదే పదే గుర్తుపెట్టుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. అరటి, మొక్కజొన్న, పత్తి రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో నరసరావుపేట ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్, మక్కిన మల్లికార్జున రావు , మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# అన్ని హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలి. బడుగు విద్యార్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కల్గించేలా అలక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదు. హాస్టళ్లల్లో పరిస్థితి పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు...పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలి.

### ప్రతి వారం ఆర్వో ప్లాంట్ల ఆడిటింగ్

"సంక్షేమ రంగానికి చెందిన శాఖలన్నీ కలిపి ఉమ్మడిగా ఓ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. అన్ని హాస్టళ్లల్లోని విద్యార్థులకు డిజిటల్ హెల్త్ రికార్డ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వైద్య పరీక్షలు నిర్వహించే సందర్భంగా విద్యార్థుల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే... ఆ అనారోగ్య సమస్యలకు గల మూలాలను విశ్లేషించాలి. దానికి అనుగుణంగా వైద్యం అందేలా చూడాలి. ఏజెన్సీ ప్రాంతాల్లోని హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా ప్రత్యేక కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇప్పించండి. బాలుర హాస్టళ్లల్లోని వారికి మగ కౌన్సిలర్ల ద్వారా... బాలికల హాస్టళ్లోని వారికి మహిళా కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే ఆత్మస్థైర్యంతో నిలబడగలిగేలా విద్యార్థులను తీర్చి దిద్దాలి. హస్టళ్లల్లో నీటి సరఫరా విషయంలో పంచాయతీరాజ్, హెల్త్, మున్సిపల్ శాఖలు, సంక్షేమ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. అన్ని హాస్టళ్లల్లో వాటర్ శాంపిల్స్ కూడా తీసుకోవాలి. ఎనిమియా, సికెల్ సెల్ వ్యాధులపై అవగాహన కల్పించే బాధ్యతను అధికారులపైనే ఉంది."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పంచాయతీ రాజ్, వైద్యారోగ్య శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బ్రిటన్‌ను వీడిన ప్రపంచ కుబేరుడు... కారణం ఇదే!

(మొదటిపేజీ తరువాయి)

ధనవంతుడిగా నిలిచారు. ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో నివసిస్తున్న ఆయన భవిష్యత్తులో దుబాయ్‌లో స్థిరపడే అవకాశాలున్నాయని సమాచారం. ఆయనకు ఇప్పటికే దుబాయ్‌తో పాటు ఐరోపా, అమెరికాలో కూడా ఆస్తులున్నాయి. రాజస్థాన్‌లో జన్మించిన లక్ష్మీ మిట్టల్, ఉక్కు పరిశ్రమలో ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేశారు. ఆయన స్థాపించిన 'ఆర్సెలర్ మిట్టల్' సంస్థ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా కొనసాగుతోంది. కంపెనీలో మిట్టల్ కుటుంబానికి సుమారు 40 శాతం వాటా ఉంది. 2021లో లక్ష్మీ మిట్టల్ సీఈఓ పదవి నుంచి వైదొలగగా ఆయన కుమారుడు ఆదిత్య మిట్టల్ ఆ బాధ్యతలను స్వీకరించారు. సుమారు 30 ఏళ్ల పాటు బ్రిటన్‌లో ఉన్నప్పటికీ అక్కడి పన్నుల విధానంలో మార్పుల కారణంగా ఆయన దేశం విడిచి వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# గంజాయి రవాణాపై కట్టుదిట్టమైన చర్య

(మొదటిపేజీ తరువాయి)

పట్టుబడ్డాడు. కేసు నమోదు అనంతరం మొత్తం 20.860 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. జాతీయ రహదారి పై వాహనాలు తనిఖీలు భాగంగా పోలీసుల వేగవంతమైన చర్యతో గంజాయి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు చేపట్టడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అక్రమ గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై పోలీసు సిబ్బందిని అభినందించారు.

# పదోన్నతులపై అధ్యయనం

(మొదటిపేజీ తరువాయి)

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మంత్రుల బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బందికి పదోన్నతుల కల్పన, ఇతర శాఖల్లో అనుసంధానించడానికి ఉన్న అవకాశాలపై మంత్రుల బృందం, ఆయా శాఖల ఉన్నతాధికారులతో చర్చించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినప్పటికీ సచివాలయ వ్యవస్థ నిర్మాణం దెబ్బతినకుండా ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశాన్ని పరిగణలోకి తీసుకుని ముందుకు వెళ్లాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ మొత్తం ప్రక్రియపై వచ్చే మార్చి నాటికి పూర్తి అధ్యయనం చేసి ఒక నివేదిక ఇవ్వాలని తెలిపారు. సచివాలయ ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసేందుకు అవసరమైన పక్షంలో ప్రతి నెలా ఒకసారి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి లోటుపాట్లపై చర్చిద్దామని చెప్పారు. ఈ సమావేశంలో జి.ఎస్.డబ్ల్యూ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ, హెూమ్, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

శాంతిభద్రత పరిస్థితులు, నేర నియంత్రణ, టెక్నాలజీ వినియోగం, పోలీస్ విభాగానికి అవసరమైన వనరులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, నేర నియంత్రణకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వసతుల విషయంలో ప్రభుత్వం రాజీపడదని తెలిపారు. త్వరలోనే అన్ని పోలీస్ స్టేషన్లకు కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు.

# కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

(మొదటిపేజీ తరువాయి)

కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు మరియు వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# ప్రవాసాంధ్రుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

ఒక ప్రకటనలో తెలిపారు. వీరితో పాటు భద్రత నిమిత్తం 8 మంది ఏపీ పోలీస్ సిబ్బంది కూడా వచ్చారని అన్నారు. ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ సూచనల మేరకు ఏపీ భవన్ బృందం సహాయక చర్యలు చేపట్టిందని తెలియజేశారు. ఢిల్లీ విమానాశ్రయంలో భారత ప్రభుత్వ అధికారుల నుండి 43 మంది తెలుగు వారిని ఏపీ భవన్ బృందం బాధ్యతగా వారిని ఏపీ భవన్‌కు తరలించి, అలసిన బాధితులకు తక్షణమే వసతి , భోజన ఏర్పాట్లు చేసి వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ఏపీ భవన్ అధికారులు అందజేశారు. బాధితులను సురక్షితంగా వారి ఇళ్లకు చేర్చడానికి నార్తర్న్ రైల్వే అధికారులతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపారు. ఎమర్జెన్సీ కోటా ద్వారా టిక్కెట్లను ఖరారు చేయించి, నేడు వారందరినీ రైళ్లలో వారి గమ్యస్థానాలకు సాగనంపారు. ఈ ఆపరేషన్‌తో కలుపుకుని, మయన్మార్ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్ నుండి ఇప్పటివరకు (19 నెలల కూటమి ప్రభుత్వ పాలనాకాలంలో) మొత్తం 79 మందిని ఏపీ భవన్ బృందం సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చగలిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రకటన రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయం అమరావతి నుండి జారీచేయతమైనది.

# నారా లోకేశ్ పర్యటన...

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించనున్నారు. రాష్ట్రంలోకి కొత్త పరిశ్రమలను ఆహ్వానించడంతో పాటు, ప్రవాసాంధ్రులను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా తొలిరోజు డిసెంబర్ 6న డల్లాస్‌లో 'తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ వంటి నగరాల్లోనూ పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. ఈ పర్యటనలో భాగంగా డల్లాస్‌కు సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో ఒక భారీ సభను నిర్వహించనున్నారు. దాదాపు 8 వేల మంది ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, కెనడా నుంచి కూడా పలువురు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, పెట్టుబడులతో భాగస్వాములు కావాలని లోకేశ్ ఈ సభలో ప్రవాసాంధ్రులను కోరనున్నారు. టెక్, ఐటీ రంగాల్లో అవకాశాలు, యువ నాయకత్వం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించినట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ స్ఫూర్తితోనే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు తాజా పర్యటన చేపడుతున్నట్లు తెలుస్తోంది.

# కరెంట్ చార్జీల పెంపు లేదు..

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర లభించింది. నాలుగు గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో జీహెచ్ఎంసీ విస్తరణ, విద్యుత్ రంగ సంస్కరణలు, క్రీడా, విద్య రంగ అభివృద్ధి వంటి పలు అంశాలపై కేబినెట్ విపులంగా చర్చింది.. నిర్ణయాలు తీసుకుంది.

1. మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం: హైదరాబాద్ పట్టణీకరణ వేగం పెరుగుతున్న నేపథ్యంలో రాజధాని పరిసర ప్రాంతాలను ఒకే పట్టణ పరిపాలన కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్ రింగ్ రోడ్డు వెంట ఉన్న 27 మున్సిపాలిటీలు/మున్సిపల్ కార్పొరేషన్లు జీహెచ్ఎంసీతో విలీనం కానున్నాయి. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ జీహెచ్ఎంసీలో వీలినం అవ్వనున్నాయి. విలీనం తర్వాత.. జీహెచ్ఎంసీ పరిధి భారీగా విస్తరించనుంది. జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. కొత్త ప్రాంతాలకు అదనపు నిధులు, మెరుగైన మౌలిక సదుపాయాలు, పౌరసేవల విస్తరణకు అవకాశాలు ఉంటాయి.

2. విద్యుత్ రంగంలో కీలక సంస్కరణలు: రాష్ట్రంలోని పెరిగిపోతున్న విద్యుత్ డిమాండ్, డిస్కంల నష్టాల నేపథ్యంలో క్యాబినెట్ ప్రధాన నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం ఉన్న %యూఞాణజూ, యాచీూణజూ% పై పేరుకుపోయిన రూ. 59,671 కోట్ల నష్ట భారం తగ్గించేందుకు ప్రభుత్వం జనవరి 2026 కల్లా మూడో డిస్కంను ఏర్పాటు చేయనుంది. మెట్రో వాటర్ బోర్డు వంటి రంగాలకు విద్యుత్ సరఫరా బాధ్యతలను ఈ కొత్త డిస్కం తీసుకోనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మాత్రం ప్రస్తుత డిస్కంలదే.

3. సోలార్ & థర్మల్ ప్రాజెక్టులకు గ్రీన్ లైట్: రాష్ట్రంలో 3,000 మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు కోసం టెండర్లు ఆహ్వానించనున్నారు. అదే విధంగా రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్‌కు ఆమోదం లభించింది. పాల్వాంచ, మక్తల్ ప్రాంతాల్లో కొత్త ప్లాంట్ల అవకాశాలు పరిశీలించనున్నారు. కొత్త పరిశ్రమలు తమకావసరమైన విద్యుత్‌ను స్వయంగా ఉత్పత్తి చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

4. హైదరాబాద్‌లో అండర్‌గ్రౌండ్ కేబుల్ సిస్టమ్: వర్షాలు, గాలివానల సమయంలో విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు హైదరాబాద్‌ను మూడు సర్కిళ్లుగా విడగొట్టి పూర్తి భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఇది అమల్లోకి వస్తే.. విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. టీ–ఫైబర్ కేబుళ్లను కూడా ఇదే సమయంలో ఏర్పాటు చేయనున్నారు.

5. విద్య, క్రీడా రంగాలకు ఉత్సాహకర నిర్ణయాలు: ములుగు జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో.. యంగ్ ఇండియా ఇన్‌టిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం 20 ఎకరాల భూమి కేటాయింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కాగా కరెంట్ చార్జీల పెంపు ఉండదని మంత్రి శ్రీధర్ బాబు క్లారిటీ ఇచ్చారు. డిస్కంల నుంచి కరెంట్ చార్జీలు పెంచాలనే ప్రతిపాదన మా వద్దకు రాలేదని స్పష్టం చేశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం, 26 నవంబర్ 2025

www.viswamvoice.com



# లోకేష్ టీమ్‌లో మార్పులు...!?







కూటమి ప్రభుత్వంలో అన్నీ తానై వ్యవహరిస్తోన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ టీమ్‌లో మార్పులు జరుగుతాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన అత్యంత కీలకమైన విద్యాశాఖతో పాటు, ఐటిశాఖకు మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర విద్యావ్యవస్థలో కీలకమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో సవాళ్లతో కూడుకున్న విద్యాశాఖను ఆయన చేపట్టారు. ఒకవైపు విద్యాశాఖను ఛాలెంజ్‌గా తీసుకున్న ఆయన మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడానికి ఐటి శాఖను కూడా ఎంచుకున్నారు. ఈ రెండు కఠినమైన మంత్రిత్వశాఖలను తీసుకుని ఆయన ఇప్పటికే అద్భుతమైన ఫలితాలను సాధించారు. విద్యాశాఖలో చాలా వరకూ మార్పులు తీసుకురాగలిగారు. అదే సమయంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రధాన హామీ అయిన మెగా డిఎస్సీని ఎటువంటి వివాదాలు లేకుండా ఏడాదిన్నరలోనే పూర్తిచేసి నిరుద్యోగులను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా మార్చేశారు. గతంలో ఎప్పుడూ ఇంత త్వరగా డీఎస్సీ పూర్తి అయిన సందర్భం లేదు. ఇదో రికార్డుగా చెప్పుకోవచ్చు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాల్లోఇదొకటని ఘనంగా ఆ పార్టీ వారు ప్రచారం చేసుకోవచ్చు. ఇది ఇలా ఉంటే..ఆయన ఎంచుకున్న మరోశాఖ ఐటిలో కూడా ప్రభంజనం సృష్టించారు. ఇతర రాష్ట్రాలు ఈర్ష్య పడే రీతిలో ఆయన రాష్ట్రంలో ఐటి రంగానికి పెట్టుబడులు సాధిస్తున్నారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేయబోతోన్న గూగూల్ డేటా సెంటర్ ఆయన పనితనానికి మచ్చుతునక. లక్ష కోట్ల గూగూల్ డేటా సెంటర్ ఆంధ్రాకు రావడం ఇతర రాష్ట్రాలకు షాక్ ఇచ్చింది. అసలు ఆంధ్రాలో ఏముందని ఇన్ని లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయనే చర్చ దేశ వ్యాప్తంగా జరుగుతోంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పలు ఐటి కంపెనీలు ఆంధ్రాకు వరస కడుతున్నాయి. లక్షలాది కోట్ల పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. ఇలా తాను ఎంపిక చేసుకున్న రెండుశాఖల్లోనూ ఆయన రికార్డులు సృష్టిస్తున్నారు. అయితే..ఇలా రికార్డులు సృష్టించడంలో.. ఆయన కృషి, పట్టుదలతో పాటు..ఆయన ఎంపిక చేసుకున్న అధికారుల పాత్ర కూడా ఉందని చెప్పవచ్చు. ఆయన టీమ్‌లో పనిచేస్తోన్న పలువురు ఐఏఎస్ అధికారులు..ఆయనతో పాటు..పరుగులు తీసున్నారు. లోకేష్ మనస్సు తెలుసుకుని, ఆయన పడుతోన్నకష్టాన్ని చూసి..వాళ్లు కూడా ఆయనతో పాటు రాష్ట్ర అభివృద్ధికై కష్టపడి పనిచేస్తున్నారు. ఇలా చేస్తోన్న అధికారుల్లో ముందుగా చెప్పుకోవాల్సింది లోకేష్ టీమ్‌లో మొదటి స్థానంలో ఉండే వ్యక్తి కాటమనేని భాస్కర్. ఐటిశాఖ కార్యదర్శిగా పనిచేస్తోన్న భాస్కర్ అత్యంత నిజాయితీపరుడు, సమర్థుడు, కష్టపడేతత్వం ఉన్నవ్యక్తి. రాష్ట్రానికి ఐటి రంగంలో లక్షల కోట్లు పెట్టుబడులు రావడం వెనుక లోకేష్‌తో పాటు భాస్కర్ కష్టం కూడా ఉంది. వేల కోట్లు పెట్టుబడులు అగ్రిమెంట్లు జరగడానికి, ఆయా కంపెనీల సిఇఓలతో నిత్యం సంప్రదింపుల జరపడానికి భాస్కర్ దిగే ఫ్లయిట్..ఎక్కే ఫ్లయిట్ అన్నట్లు పర్యటనలు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలోని జెఎన్‌టియులో ఉన్నతాభ్యాసం చేసిన ఈ ఉన్నతాధికారి తనకు అప్పగించిన పని పూర్తి చేసిన తరువాతే ఇతర విషయాలు చూస్తారు. తనతో పాటు తన వద్ద పనిచేసే అధికారులను, ఉద్యోగులను పరుగులు పెట్టిస్తారు. ఈ క్రమంలో ఉద్యోగులతో దురుసుగా వ్యవహరిస్తారనే పేరు వచ్చినా ఆయన లెక్కచేయరు. అనవసరంగా ఒక్క మాట కూడా మాట్లాడని ఈ అధికారి..అప్పగించిన పనిచేయకపోతే...మాత్రం దులిపేస్తారు...ఇదే కారణంతో చాలా మంది ఉద్యోగులు ఆయనపై అసంతృప్తిగా ఉన్నారు. ఆయన ఎప్పుడు బదిలీ అవుతారని..ఎదురు చూస్తున్నారు.

ఇది ఇలా ఉంటే..విద్యాశాఖ కార్యదర్శిగా పనిచేస్తోన్న కోన శశిధర్ మంత్రి నారా లోకేష్‌కు తలలో నాలుకగా వ్యవహరిస్తున్నారు. లోకేష్ ఇచ్చిన లక్ష్యాలను ఆగమేఘాలపై పూర్తి చేసి ఆయనతో ప్రశంసలు పొందుతున్నారు. సమర్థవంతంగా పనిచేసే అధికారిగా కోన శశిధర్‌కు మంచిపేరు ఉంది. గతంలో ఆయన అనంతపురం కలెక్టర్‌గా పనిచేసినప్పుడు కియా పరిశ్రమకు నీటి సదుపాయాన్ని రికార్డు సమయంలో కల్పించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారు. ఆయన కృషిని చూసే..అప్పట్లో కీలకమైన గుంటూరు జిల్లాకు ఆయనను చంద్రబాబు కలెక్టర్‌గా నియమించారు. కాగా సర్వశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు కూడా లోకేష్ టీమ్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. మంత్రి ఆశయాలకు అనుగుణంగా ఆయన పనిచేస్తున్నారు. అయితే..ఈ అధికారి ఉన్నతమైన సంస్కారవంతుడని ఆయన వద్ద పనిచేసే ఉద్యోగులు చెబుతున్నారు. ఆయన దేవుడులాంటి వారని ఇటువంటి అధికారిని తాము ఎప్పుడూ చూడలేదని విజయవాడలోని కేంద్ర సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు చెబుతున్నారు. మంచి మనస్సు ఉన్న వ్యక్తి అని, పేదలు, విద్యార్థులు, మహిళల ఉద్యోగులు సమస్యలపై ఆయన వెంటనే స్పందిస్తారని, ఈ క్రమంలోనే మంత్రి లోకేష్‌కు, విద్యాశాఖకు ఆయన మంచిపేరు తెచ్చిపెడుతున్నారని వారు అంటున్నారు. కాగా మరో అధికారి రామరాజు కూడా కీలకంగా పనిచేస్తున్నారు. డిఎస్సీ నిర్వహణ, ఇతర విషయాల్లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. ఇలా సమర్థవంతమైన టీమ్‌ను నిర్మించుకుని ఏడాదిన్నర నుంచి లోకేష్ అద్భుత ఫలితాలను రాబడుతున్నారు. అయితే..ఇప్పుడా టీమ్‌లో మార్పులు జరుగుతాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. ముందుగా ఐటిశాఖ కార్యదర్శిగా ఉన్న కాటంనేని భాస్కర్ కేంద్ర సర్వీసులకు వెళుతున్నారని ప్రచారం సాగుతోంది. లోకేష్ టీమ్‌లో అత్యంత కీలకమైన ఈయన ఢిల్లీకి వెళితే..ఆయన స్థానాన్ని భర్తీచేసే అధికారి ఎవరో..? అటువంటి అధికారిని వెతుక్కోవడం లోకేష్‌కు కత్తిమీదసామే. అయితే..ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లకపోవచ్చనే ప్రచారం కూడా ఉంది. అయితే..తాను కేంద్ర సర్వీసులకు వెళుతున్నానని కొందరి వద్ద భాస్కర్ వ్యాఖ్యానించారని ప్రచారం జరుగుతోంది. ఇది ఇలా ఉంటే..భాస్కర్ కేంద్ర సర్వీసులకు వెళితే..ఆస్థానంలో ఇప్పుడు విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న కోన శశిధర్ ఐటిశాఖకు వస్తారని తెలుస్తోంది. మరి ఆయన నిర్వహిస్తోన్న విద్యాశాఖను ఎవరికి కేటాయిస్తోరో చూడాలి. అదే సమయంలో లోకేష్ టీమ్‌లో ఉన్న మరో అధికారిని కూడా బదిలీ చేస్తారంటున్నారు. మొత్తం మీద ఏడాదిన్నర నుంచి లోకేష్‌ను అంటిపెట్టుకుని, ఆయన వెంట పరుగులుతీస్తోన్న ఈ బృందంలో మార్పులు-చేర్పులు ఉంటాయనే ప్రచారం జోరుగా ఉంది. డిసెంబర్‌లో ఈ మార్పులు ఉంటాయంటున్నారు. చూద్దాం ఏమి జరుగుతుందో..?

# కర్నూలులో హైకోర్టు బెంచ్ దిశగా అడుగులు !



ఏపీలో మరో కీలక పరిణామం జరగబోతోంది. రాయలసీమకు ముఖద్వారంగా ఉన్న కర్నూలులో తొందరగా హైకోర్టు ఏర్పాటుకు వడి వడిగా అడుగులు పడుతున్నాయా అన్న చర్చ సాగుతోంది. ఏపీ రాష్ట్రం ఆవిర్భావం వెనక శ్రీభాగ్ ఒప్పందం ఉంది. ఈ ఒప్పందం ప్రకారం రాజధాని అయినా లేదా హైకోర్టు అయినా కర్నూల్ కి ఇవ్వాలి. అయితే రాజధాని అమరావతిలో ఏర్పాటు అయింది. హైకోర్టు సైతం అమరావతిలోనే ఉంది. దాంతో కర్నూల్ కి అన్యాయం చేయకుండా హైకోర్టు బెంచ్ ని ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొందరలోనే అది సాకారం అవుతుందని అంతా భావిస్తున్నారు.

**మంత్రి కీలక వ్యాఖ్యలు :**

ఇదిలా ఉంటే కర్నూల్ లో హైకోర్టు బెంచ్ విషయంలో జిల్లాకు చెందిన మంత్రి టీజీ వెంకటేష్ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. కర్నూల్ ఏబీసీ క్యాంప్ క్వార్టర్స్ లో హై కోర్టు బెంచ్ ని ఏర్పాటు చేస్తామని తాజా పర్యటనలో ప్రకటించారు. అది ప్రభుత్వ క్వార్టర్స్ అని మంత్రి అంటూ అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అక్కడ అలాంటి పనులు ఇక మీదట చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు అవసరం అయితే గట్టిగా వ్యవహరిస్తామని అన్నారు.

**వచ్చేసినట్లేనా :**

హైకోర్టు బెంచ్ అన్నది కర్నూల్ కి రావడం అన్నది సాంకేతికపరమైన అంశాల మీద ఆధారపడి ఉంది అంటున్నారు. దీని మీద అత్యున్నత న్యాయ స్థానం నిర్ణయం తీసుకుంటే ఆ మీదట రాష్ట్రపతి ఉత్తర్వులతో అవుతుందని అంటున్నారు. కేంద్రం ఎటూ సానుకూలంగా ఉండడంతో ఈ ప్రక్రియ అన్నది సజావుగానే సాగుతుందని అంటున్నారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తే అక్కడ కేసులు ఎన్ని ఉన్నాయి ఏమిటి అన్నది కూడా పరిశీలిస్తారు. ఇక స్థానికంగా అధికంగా వాజ్యాలు ఉంటే వాటి కోసం నేరుగా అమరావతి రాకుండా బెంచ్ ని ఏర్పాటు చేస్తారు. ఈ రకమైన విషయంలో సీమలోని నాలుగు జిల్లాల నుంచి కేసులు ఎక్కువగానే ఉన్నాయని అంటున్నారు దాంతో బెంచ్ ఏర్పాటుకు తగిన పరిస్థితులు ఉన్నాయని చెబుతున్నారు. మరో వైపు చూస్తే కర్నూల్ కి హై కోర్టు ఇవ్వడం ద్వారా రాజకీయంగా కూడా కూటమి ప్రభుత్వానికి మైలేజ్ వస్తుందని అంటున్నారు. మరి పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో దీనికి సంబంధించిన కదలిక ఏమైనా ఉంటుందా అన్నది కూడా చూడాలి. ఏది ఏమైనా మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు మాత్రం చర్చనీయాంశంగానే ఉన్నాయని అంటున్నారు.

# సాయిరెడ్డి రీ ఎంట్రీ ఖాయం...

## నోట్ దిస్ పాయింట్ !



విజయసాయిరెడ్డి తాజాగా సండె రోజున ఉత్తరాంధ్ర వచ్చి మరీ వైసీపీ మీద కొన్ని విమర్శలు చేశారు అధినేత జగన్ ని ఏమీ అనకుండానే కోటరీ మాటలు వింటున్నారు అని సెటైర్లు వేశారు. ఇది ఎలా ఉంది అంటే జగన్ మంచివారే కానీ వారి మాటలు వినడంతోనే అంతా అన్నట్లుగా. అంటే జగన్ ని ఇండైరెక్ట్ గా తప్పుడు చెప్పుడు మాటలు వింటున్నారు అనడమే అని తాత్పర్యం కూడా వైసీపీ నేతలు చెబుతున్నారు. జగన్ విషయంలో సాయిరెడ్డి ఎందుకు పదే పదే కోటరీ అని అంటున్నారో ఫ్యాన్ పార్టీ నేతలకు అర్థం కాకపోయినా ఆయన రాజకీయంగా రీ ఎంట్రీ ఇస్తారు అని మాత్రం ఊహిస్తున్నారు. కోటరీ పేరుతో జగన్ తనను దూరం చేసుకున్నారు అని చెప్పడానికే విజయసాయిరెడ్డి ఇలా చేస్తున్నారు అన్నది కూడా ఉంది.

**అదే సస్పెన్స్ :**

విజయసాయిరెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని పొగడడం కూడా ఈ సందర్భంగా వైసీపీ నేతలు గుర్తు చేసుకుంటున్నారు. పవన్ తో తనకు రెండు దశాబ్దాల దోస్తీ ఉందని చెప్పడాన్ని నోట్ దిస్ పాయింట్ అని అంటున్నారు. అంటే పవన్ వైపు విజయసాయిరెడ్డి చూస్తున్నారా అన్న కొత్త చర్చ కూడా మొదలైంది. మొదట కాంగ్రెస్ నుంచి వచ్చి తరువాత వైసీపీలో చేరి కీలక స్థానానికి ఎదిగిన విజయసాయిరెడ్డి ముందు ఉన్న ఆప్షన్లు బీజేపీ టీడీపీ జనసేన అని అంటున్నారు. అయితే ఆయన వైసీపీకి రాజీనామా చేశాక ఆయనకు ఉన్న పరిచయాల బీజేపీలో చేరుతారు అని అనుకున్నారు. కానీ అలాంటిది ఏమీ జరగలేదు, ఆ తరువాత టీడీపీలో చేరుతారు అని అనుకున్నా అది కూడా జరగలేదు. ఇపుడు జనసేన ఒక ఆప్షన్ ఉంది అని అంటున్నారు.

**అది వీలు అవుతుందా :**

జనసేనలో విజయసాయిరెడ్డి చేరడం అన్నది వీలు అవుతుందా అంటే రాజకీయాలలో ఏమైనా జరగవచ్చు కాబట్టి ఏ సంగతీ చెప్పలేమని అంటున్నారు. అయితే జనసేనలో పవన్ కళ్యాణ్ తరువాత అన్నీ చూసుకునే నాదెండ్ల మనోహర్ ఉన్నారు. ఆయనే పార్టీలో మొత్తం చూస్తారు. అంటే జగన్ దగ్గర విజయసాయిరెడ్డి లా అన్న మాట అని అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి వెళ్ళినా అందరిలాగానే ఒక నాయకుడిగా ఉండాల్సి వస్తుంది ఇక ఆయన అనుకున్నది కూడా అక్కడ జరుగుతుంది అని కూడా ఎవరూ చెప్పలేరు అని అంటున్నారు.

**కొత్త పార్టీ అంటూ :**

ఇక కొత్త పార్టీ పెడతాను అని విజయసాయిరెడ్డి ఒక ప్రకటన చేశారు అయితే అది ఇపుడు కాదని అన్నారు. కానీ కొత్త పార్టీ పెట్టినా ఏపీలో ఉన్న రాజకీయ పరిస్థితుల్లో అది ఎంత వరకూ మనగలుగుతుంది అన్న చర్చ కూడా సాగుతోంది. ఇక బీహార్ లో పీకే ఉరఫ్ ప్రశాంత్ కిశోర్ కూడా పార్టీ పెట్టి తాజా ఫలితాలతో దెబ్బ తిన్నారు చాలా మంది పార్టీ పెట్టలని అనుకున్నా అదంతా ఈజీ కాదు, జనాలు అయితె కొన్ని పార్టీలకే కట్టుబడి ఉన్నారు. ఓటు షేర్ వారికి ట్రెడిషనల్ గా దక్కుతోంది. దాంతో రాజకీయంగా మంచి వ్యూహకర్త అయిన విజయసాయిరెడ్డి ఆ పని చేస్తారా అంటే డౌటే అంటున్నారు. మరి ఆయనలో చూస్తే రాజకీయ తహతహ కనిపిస్తోంది అని అంటున్నారు. అందువల్ల ఆయన వచ్చే ఎన్నికల నాటికి ఏదో ఒక పార్టీలో చేరడం ఖాయమని మరి ఆ పార్టీ ఏదీ అంటేనే సస్పెన్స్ అని అంటున్నారు. సో విజయసాయిరెడ్డి తాజా ప్రకటనల మీద వైసీపీలో అయితే పెద్ద చర్చే సాగుతోందిట.

# గ్రహాంతర వాసుల గుట్టు విప్పే భారీ టెలీస్కోప్

**- భారత దేశ భాగస్వామ్యంతో జపాన్ నిర్మాణం**
**- 30 మీటర్ల ప్రైమరీ మిర్రర్ సహా మొత్తం 500 ల మిర్రర్లతో ఏర్పాటు**
**- విశ్వ రహస్యాలపై పరిశోధనలో సరికొత్త ముందడుగు**



**విశ్వం వాయిస్ న్యూస్ :** సువిశాల విశ్వంలో మనకు తెలియని వింతలు,విశేషాలు ఎన్నో ఉన్నాయని, సౌర కుటుంబం ఆవల జీవం ఉనికి ఉండే అవకాశం ఉందని ఖగోళ శాస్త్రవేత్తల అభిప్రాయం. విశ్వంలోని ఈ రహస్యాల గుట్టు విప్పేందుకు నిరంతరం పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు టెక్నాలజీని జోడిస్తూ శోధన చేస్తూనే ఉన్నారు. గ్రహాంతర వాసుల ఉనికిని గుర్తించేందుకు జరుగుతున్న పరిశోధనల్లో జపాన్ తాజాగా సరికొత్త టెలిస్కోప్ నిర్మాణం తలపెట్టింది. థర్టీ మీటర్ టెలిస్కోప్ (టీఎంటీ) పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భారత దేశానికీ భాగస్వామ్యం ఉంది. ప్రపంచంలోనే అత్యంత భారీ టెలిస్కోప్ ల సరసన చోటు సంపాదించుకునేలా నిర్మించాలని ప్రయత్నిస్తోంది. ఈ టెలిస్కోప్ తో గ్రహాంతరవాసులు ఉన్నారా అనే ప్రశ్నకు సమాధానం కనుగొనేందుకు ఇరు దేశాలు పరిశోధనలు ప్రారంభించాయి.

**40 ఏళ్ల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్..**

జపాన్ ఖగోళ శాస్త్రవేత్తలు 40 సంవత్సరాల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్ పంపించారు. వాటికి ప్రతిస్పందనను గుర్తించేందుకు తాజాగా ఈ టెలిస్కోప్ తో ప్రయత్నిస్తున్నారు. జపాన్‌లోని హ్యోగో యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త షిన్యా నరుసావా నేతృత్వంలోని బృందం గ్రహాంతరవాసుల నుంచి వచ్చే ప్రతిస్పందనను వినడానికి సిద్ధమవుతోంది. 1983 ఆగస్టు 15న ప్రొఫెసర్లు మసాకి మోరిమోటో, హిసాషి హిరబయాషిలు స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం యొక్క యాంటెన్నాను ఉపయోగించి భూమి చరిత్ర మరియు మానవ రూపం గురించి 13 చిత్రాలతో కూడిన రేడియో సిగ్నల్స్‌ను అంతరిక్షంలోకి పంపారు. ఆ సందేశం పంపిన నక్షత్ర వ్యవస్థకు సుమారు 40 సంవత్సరాలలో చేరుతుందని వారు అంచనా వేశారు.

**థర్టీ మీటర్ టెలిస్కోప్**

ప్రపంచంలోని అత్యంత పెద్ద ఆప్టికల్ మరియు ఇన్‌ఫ్రారెడ్ టెలిస్కోప్‌లలో థర్టీ మీటర్ టెలిస్కోప్ ఒకటి. ఇది విశ్వం యొక్క లోతైన రహస్యాలను ఛేదించడానికి, సుదూర నక్షత్రాలు, గెలాక్సీలు మరియు ఎక్సోప్లానెట్‌లను అధ్యయనం చేయడానికి ఉద్దేశించి నిర్మిస్తున్నారు. దీని ప్రైమరీ మిర్రర్ 30 మీటర్ల వ్యాసం కలిగి ఉంటుంది. ఇది 492 చిన్న, హెక్సాగోనల్ అద్దం భాగాలను కలిపి ఒకే ఉపరితలంగా పనిచేసేలా రూపొందించనున్నారు. ఈ టెలిస్కోప్ నిర్మాణానికి లడఖ్ లోని హాన్లే ప్రాంతం పరిశీలనలో ఉంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ లో భారత్, జపాన్ కీలక దేశాలు కాగా అమెరికా, కెనడా, చైనాలు కూడా ఇందులో పాలుపంచుకోనున్నాయి.



ఎన్నో కష్టాలు ఒడిదుడుకులు మధురస్మృతులతో

# సుదీర్ఘ రాజకీయ ప్రయాణం ఆ స్నేహానికి 40 ఏళ్లు..

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చరిత్ర కలిగిన కొత్తపేట నియోజకవర్గంలో ఎంతోమంది ప్రముఖులు రాజకీయ ముఖచిత్రంలో నిలిచారు.పూర్వం బ్రహ్మణులు, క్షత్రియులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే రాజకీయ పగ్గాలు చేపట్టారు. నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన కాపు సామాజిక వర్గంలో చైతన్యం తీసుకొచ్చి మొట్టమొదటిగా బండారు సత్యానందరావు ఎమ్మెల్యే కాగలిగారు. వారితోపాటు స్నేహితుడైన ధర్నాల రామకృష్ణ రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. వీరి స్నేహితుడికి అండదండలు అందిస్తూ ఆయన కూడా రాజకీయంగా ఎదిగారు. ఎంపీటీసీగా మందపల్లి దేవస్థానం చైర్మన్గా జడ్పిటిసిగా ఆయన పలు పదవులు చేపట్టారు. ఇద్దరి రాజకీయ ప్రస్థానం 40 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ 40 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు కష్టాలు మధుర స్మృతులు మధ్యన రాజకీయ ప్రస్థానం సాగింది. వారి ఇరువురి కలయికలో ఎన్నో రాజకీయ సమస్యలను అధిగమించారు అభివృద్ధిని చూశారు. కొత్తపేటలో అందరికీ తెలిసిన విషయమే అయితే ఇప్పుడు ఏంటా విషయం కొత్తగా అంటే ధర్నాల రామకృష్ణ సొంత గ్రామంలో సుమారు ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.దానికి కర్త కర్మ క్రియ అన్ని తానై ఈరోజు పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ధర్నాల రామకృష్ణ ఏర్పాటు చేశారు. వీరి స్నేహానికి అర్థం వచ్చేలా బండారు సత్యానందరావు పేరుమీద కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ట్రబుల్ షూటర్ రామకృష్ణ వివాదాలు, సమస్యలను తగువులను పరిష్కరించడంలో ఆయన నేర్పరితనం సామర్థ్యం తో ధర్నాల రామకృష్ణ ట్రబుల్ షూటర్ గా పేరుగాంచారు. ఇప్పటికి ఏదైనా కొన్ని కీలక బాధ్యతలను ఆయనకే అప్పచెబుతారని చెప్పుకుంటారు. పార్టీలతో ప్రమేయం లేకుండా స్నేహానికి విలువనిస్తూ ఆయన వెన్నంటే ప్రయాణిస్తున్న వీరి స్నేహం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ వీరు తలపెట్టిన కార్యక్రమాలు జయప్రదం కావాలని ఆశిస్తూన్నట్లు గుబ్బల మూర్తి టీడీపీ నాయకులు తెలియజేశారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# రైతు సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం..

## 48 గంటల్లో ధాన్యం నగదు రైతుల ఖాతాల్లోకి – రైతన్న మీకోసంలో ఎమ్మెల్యే గోరంట్ల..

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. కడియం మండలం కడియం గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా మంగళవారం రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర లో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2 విడతల్లో 46.86 లక్షల రైతు కుటుంబాలకు రూ.6310 కోట్లు అందజేశామని తెలిపారు. ఒక్కొక్కరికి రూ.14 వేలు ఇచ్చామని సూపర్ సిక్స్ హామీలలో ప్రతి హామీని అమల్లోకి తెచ్చామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోనే వారి ఖాతాలలో సొమ్మును జమ చేయడం కూటమి ప్రభుత్వంకే సాధ్యమైందని పేర్కొన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా



ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూ, డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీ కల్పిస్తున్నదని ఆయన తెలిపారు. బిందు సేద్యంతో ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. అధికంగా రసాయనాలు వాడకుండా ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం వల్ల ఆరోగ్యకరమైన పంటలు లభిస్తాయని చెప్పారు. డ్రోన్ల వినియోగం, యాంత్రికరణ, భూసార పరీక్షలు వంటి ఆధునాతన పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అలానే రైతులకు ఏరువాక కిట్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని రైతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు, కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ యాప్‌లో రైతుల వివరాలను నమోదు చేశారు. కార్యక్రమంలో ఎం.పి.పి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ మోసిగంటి సత్యవతి, మండల తెదేపా అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ వెలుగుబంటి నాని, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, సర్పంచ్ అన్నదేవుల చంటి, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ జమ్మి, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, ప్రత్తిపాటి రామారావు చౌదరి, పాతూరి రాజేష్, మర్రెడ్డి రమేష్, పాఠంశెట్టి రాంజీ, గుత్తుల హరిప్రసాద్, సూరపరెడ్డి జానకిరామ్, విత్తనాల సాయి, జల్లి కృపారావు, వరగూగుల వెంకటేశ్వరరావు, చిలుకూరి ప్రభాకర్, వనుం సూరిబాబు, కనికెళ్ల బుల్లయ్య, కాయల సత్యనారాయణ, గుత్తుల కిషోర్, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, ఎంపీడీవో రమేష్, జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం.శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పుష్కరాల రేవు, దేవీచౌక్ వద్ద రాళ్ళ వలన ప్రమాదాలు

## పత్రికా ప్రకటనలో భరత్ రామ్‌ను దుయ్యబట్టిన దొండపాటి, స్వాతి సత్యనారాయణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ఐదేళ్లు అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని పాపాలన్నీ చేసిందని, ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ రాష్ట్రాన్ని నాశనం చేస్తే... మిడిమిడి జ్ఞానం, అనాలోచిత పనులతో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ రాజమహేంద్రవరాన్ని సర్వనాశనం చేశాడని చాంబర్ మాజీ అధ్యక్షుడు దొండపాటి సత్యంబాబు, దేవీచౌక్ వర్తక సంఘం అధ్యక్షులు స్వాతి సత్యనారాయణ మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం వారు సంయుక్తంగా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్ళ వైసీపీ నాయకులు చేసిన అవినీతి పనులు ప్రజలకు శాపాలుగా మారాయని దుయ్యబట్టారు. మాజీ ఎంపి మార్గాని భరత్ సొంత అజెండాతో పనిచేసి అడ్డదిడ్డంగా వ్యవహరించి దేవీచౌక్, పుష్కరఘాట్ లో రాళ్ళు వేయడంవల్ల నిత్యం వీటిని తన్నుకుని ప్రజలు పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రచారానికి వెళితే ప్రజలు, వ్యాపారులు





ముక్తకంఠంతో ఎ.కె.సి కాలేజీ రోడ్డులో హ్యాపీ స్ట్రీట్ తొలగించాలని, మెయిన్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ స్తంభాలు తీసివేయాలని, దేవీచౌక్ పుష్కరఘాట్ లో రాళ్ళపై రోడ్డు వేయాలని అడిగేవారని గుర్తు చేశారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మెయిన్ రోడ్డులో లైట్లు, హ్యాపీ స్ట్రీట్ తొలగించారని, పుష్కరాల రేవు, దేవీచౌక్ వద్ద ఉన్న రాళ్ళు విషయంలో విజిలెన్స్ విచారణ జరుగుతోందని త్వరలో వీటికి మోక్షం కలుగుతుందని అన్నారు. దేవీచౌక్ లో రాళ్ళు పైకిలేచి పోవడంవల్ల రోజూ ద్విచక్ర వాహనాలపై వెళ్ళేవారు, పాదచారులు పడిపోతున్నారని, కాళ్ళు చేతులు విరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మార్గాని భరత్ రామ్ తన మొండితనం... ఒంటెద్దు పోకడలో ఈ రాళ్ళు వేసి ప్రజాధనం దుర్వినియోగం చేశాడని మండిపడ్డారు. దేవీచౌక్, పుష్కరఘాట్ లో అవగాహన లేకుండా రాళ్ళు వేయించి మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. దేవీచౌక్ లో రోజూ పది పన్నెండు మంది పడిపోతున్నారని,వర్షం వస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉంటోందని మండిపడ్డారు. ప్రజల ఇబ్బందులను గుర్తించకుండా కేవలం పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ప్రజల అభీష్టం మేరకు త్వరలో రాళ్ళు పూర్తిగా తొలగించడం లేదా పైన రోడ్డు వేయడం జరుగుతుందన్నారు.

### రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుపై

# హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే శిరీషదేవి

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపిన మంత్రివర్గ ఉప సంఘం



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ ఛైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల సరిహద్దుల మార్పులపై ఆయన నేతృత్వంలో సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంతో రంపచోడవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటు అంశం తాజాగా తెరమీదకు వచ్చింది. ఈ క్రమంలో పరిమిత స్థాయిలోనే మార్పులు, చేర్పులు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లను కలపకుండా కొత్త జిల్లా ఏర్పాటు చేయడమే మంచిదని మంత్రివర్గ ఉప సంఘానికి సీఎం సూచనలు చేశారు. ఈ మేరకు రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకి మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం చేయటం శుభపరిణామమన్నారు. ఈ విషయంలో గతంలో ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో పోలవరం సమావేశంలో ప్రత్యేక జిల్లా ఏర్పాటు నెరవేర్చినందుకు ఎమ్మెల్యే రంపచోడవరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కోలుగోలు కరువైంది

## పచ్చి ధాన్యం కొలుగొలు లేక రైతులు కుప్పలు తిప్పలు

**దేవి పట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవీపట్నం మండలంలో పచ్చిధాన్యాలు కొనుగోలు లేక రైతులు కాలీ గా ఉంది ఎత్తు మైదానాల వైపు చూస్తున్నారు. పచ్చిధాన్యం కొనుగోలు లేక తిప్పలు పడుతున్నామని రైతులు కన్నీళ్ళతో చెబుతున్నారు. అన్నిచోట్ల పచ్చిధాన్యం కొనుగోలు చేస్తుంటే, దేవీపట్నం మండలంలో మాత్రం పచ్చిధాన్యం కొనుగోలు లేదని ఏడుపులు పెడుతున్నారు. దరిద్రం అంత మన దేవీపట్నం మండలంలోనే ఉందని రైతులు ప్రత్యేకంగా చెబుతున్నారు. ఈ పచ్చి ధాన్యం కొనుగోలు చెయ్యకపోవడంతో కాలీ దిబ్బల వైపు గుట్టలు పోసి, ఆకాశం వైపు చుస్తునారు. ఈ నెల 27 తారీకున తుఫాన్ ఉందని తెలియడంతో ఇంకా ఎక్కువ బాధ పడుతున్నారు. కొన్నిచోట్ల మొన్న తుఫాను కారణంగా సగం నాశనం అయిపోయి, ఇప్పుడు చేతికొచ్చింది కాస్త మళ్లీ తుఫాను పాడు చేస్తుందని భయం రైతుల్లో మరింత నిరాశ ఎదురైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పచ్చి ధాన్యం కొనుగోలు చేయాలనీ రైతులు కోరున్నారు.

# అన్నదాత రెండో విడత డబ్బులు రైతుల ఖాతాలో జమ



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతన్న నీ కోసం కార్యక్రమంలో భాగంగా చింతూరు మండలం కూటమి నాయకులు, మండల కేంద్రంలోని సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలకు అన్నదాత కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లా చిన్న రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి ఓబిళ్ళ నేని నర్సింహారావు, సీనియర్ నాయకుడు సయ్యద్ ఆసిఫ్, తెలుగు యువత మండల అధ్యక్షుడు గడ్డం సురేష్ చౌదరి, ఎస్.కె మస్తాన్ జానీ గ్రామ పెద్దలు కారం కొండయ్య, మాజీ ఎంపీటీసీ పంద్రుమ్ పొదయ్య, పంద్రమ్ సుబ్బారావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో చింతూరు టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం కొత్తపల్లి పంచాయితీలో చింతూరు టిడిపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతులప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియపరిచడం జరిగింది. రైతులకు ఉపయోగకరమైన నీటిభద్రత,డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రోసీసింగ్,పాడి రైతులకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలకు ప్రతి ఒక్కరు వేసుకోవాలిని వాటి వాళ్ళ మంచి ఆదాయం వస్తుందని, ప్రతి రైతుకి ప్రభుత్వం ద్వారా అందించే రైతు భరోసా ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది అని తెలియజేసారు. కౌలు రైతులకు అన్నదాత రాలేని యెడల తనకు తెలియజేస్తే అధికారులు దృష్టిలో తీసుకు వెళ్తానని మాట్లాడారు. పాడి రైతులకు ఎటువంటి సమస్యలున్న సంబంధిత వెటర్నరీ అసిస్టెంట్ సంప్రదించాలని తెలియజేసారు. ఈ చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ పసుపులేటి సల్మాన్ రాజ్,మాజీ సర్పంచ్ కరణం లక్ష్మణ్,విఆర్ఓ లక్ష్మణ్, మండల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా ఏర్పాటుపై హర్షం వ్యక్తం : ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి

**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు టీడీపీ కార్యాలయం లో అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి గారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ అత్యధిక గిరిజన జనాభా కలిగి కోయ కొండరెడ్ల తో కూడిన జిల్లాను దానిలో కోయ భాష ఎక్కువగా మాట్లాడే గిరిజనం ఉన్న జిల్లా ఏర్పాటు చేయడం హర్షదాయకమని అన్నారు. 2022 వరదలా సమయంలో వరద బాధితులు పరామర్శించడం కోసం చింతూరు డివిజన్ కూనవరం మండలం విచ్చేసినప్పుడు పోలవరం ప్రాజెక్టు ముంపు గురి అవుతున్న మండలాల ప్రజల బాధను చూసి అల్లూరి సీతారామ జిల్లా కేంద్రం పాడేరు సుదీర్ఘంగా దూరంగా ఉండటం పరిపాలన సౌలభ్యం దూరంగా జిల్లా కేంద్రం



ఉండటం తో ముంపు గురవుతున్న మండలాలతో పాటు రంపచోడవరం నియోజకవర్గం లో పది మండలాలతో పోలవరం జిల్లా చేస్తానని హామీ ఇవ్వడం ఆ హామీని నేడు కార్యరూపం దాల్చడం పోలవరం ముంపు మండలాల ప్రజలకు ఇచ్చిన హామీ నేరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నెరవేర్చినందుకు చింతూరు డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.కూటమి నాయకత్వం జిల్లా ఏర్పాటు సహకారం చేసిన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్, పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే బాలరాజుకు ధన్యవాదాలు తెలియజేశారు.పోలవరం జిల్లాకు ఏర్పాటు సహకరించిన నాయకులకు,అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ నరసింహారావు, కో క్లస్టర్ రామారావు బిసి సెల్ అధ్యక్షులు నూకచారి,యూనిట్ ఇంచార్జి లు శీలం తమ్మయ్య, శ్రీరామ్ మూర్తి, తెలుగు యూత్ అధ్యక్షులు సురేష్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకులు సయ్యద్ ఆసిఫ్, వాసా శ్రీ రామ్ రెడ్డి కట్ట శంకర్ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ

# ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సీ సివిల్స్ కోచింగ్

## దరఖాస్తుకు నేడు చివరి రోజు : జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్ జ్యోతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యూపీఎస్సీ సివిల్స్ కోచింగ్ అవకాశాన్ని నిరుద్యోగ యువత తప్పక వినియోగించుకోవాలనీ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి మంగళవారం ఓ ప్రకటనలో తెలియచేశారు. ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష ఉచిత శిక్షణ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి వివరాలు తెలియ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా 340 మంది అర్హులైన ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచిత యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఉచిత కోచింగ్ అందించ నున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఏఎస్ వి.ప్రసన్న వెంకటేష్ తెలియ చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో నిర్వహించబడుతుందని తెలిపారు. 4 నెలల శిక్షణా కార్యక్రమం (10.12.2025 నుండి 10.04.2026 వరకు) సందర్భంగా అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం వంటి సౌకర్యాలు అందించబడతాయని పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయనీ, ఇప్పుడు దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేయాలని సూచించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు 30.11.2025న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి. ఇందులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన అన్ని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత తప్పక వినియోగించుకోవాలని ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు https://apstudy-circle.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# రాజమండ్రి గోశాలలో గోవులు మృతిపై సమగ్ర విచారణ

## ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ రెహానా బేగం ఆదేశాలు.. – కమిషనర్ ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గో సంరక్షణలో ఆర్టీఐ కీలక ఆదేశాలు. రాజమండ్రి సమీపంలోని బొబ్బిల్లంకలో శ్రీ భగవాన్ మహావీర్ జైన్ గోశాలలో గోవులు చనిపోతున్నాయన్న అంశం పై సమగ్ర విచారణకు ఆదేశించిన ఆర్టీఐ కమిషనర్ డాక్టర్ రెహానా బేగం. కమిషనర్ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం కదిలింది. రాజమండ్రి బొబ్బిల్లంకలోని శ్రీ భగవాన్ మహావీర్ జైన్ గోశాలలో చనిపోయిన గోవులు ఎన్ని, ఏ కారణాల వల్ల చనిపోయాయి, గోసాల కెపాసిటీ ఎంత, సిబ్బంది, ఆహార, నీటి నిల్వలు తదితర అంశాల పై ఆర్ శ్రీనివాస్ అనే సామాజిక కార్యకర్త ఆర్టీఐ కింద 30 అక్టోబర్ 2023న సమాచారాన్ని అడిగారు. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి సరైన సమాధానం రాకపోవటంతో గత ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ కమిషన్ లో సెకెండ్ అప్పీల్ దాఖలు చేశారు. ఈ కేసును ఈ ఏడాది ఆగష్టు 12వ తేదీన విచారించిన ఆర్టీఐ కమిషనర్ డా. రెహానా బేగం దరఖాస్తు దారుకు పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఆ సందర్భంగా హాజరైన రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు శ్రీ భగవాన్ మహావీర్ జైన్ గోశాల ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో ఉందని, ప్రభుత్వ యంత్రాంగం అధీనంలో లేదని ఆర్టీఐ కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. గోశాల ప్రైవేటు సంస్థ నిర్వహణ కింద ఉన్నప్పటికీ మూగ జీవాలు ముఖ్యంగా గోవుల సంరక్షణ విషయంలో ప్రభుత్వ యంత్రాంగం తమ బాధ్యత నుంచి తప్పించుకోవటం సరైంది కాదని, గోశాలలో గోవుల మరణాల ఆరోపణలు, వాస్తవ పరిస్థితి పై క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆర్టీఐ చట్టం, సెక్షన్ 18 (2) కింద కమిషనర్ డా. రెహానా బేగం ఆదేశించారు. ఇవాళ మంగళగిరి కమిషన్ కార్యాలయంలో జరిగిన విచారణకు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ డా. వినూత్న ప్రత్యక్షంగా హాజరై విచారణ నివేదిక కమిషనర్ కు, దరఖాస్తుదారుకు సమర్పించారు. కమిషనర్ డా. రెహానా ఆదేశాలతో జిల్లా యంత్రాంగం గోశాలలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపింది. గోశాల నిర్వహణలో ఉన్న లోపాలను గుర్తించింది. సీసీటీవీ కెమెరాలు పని చేయటం లేదని, రికార్డులను సరిగా నిర్వహించటం లేదని నివేదికలో పేర్కొన్నారు. గోసాల నిర్వహణను ఎండోమెంట్ శాఖ అధీనంలోకి తీసుకుని వచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. కమిషన్ ఆదేశాల నేపథ్యంలో గోవుల ఆరోగ్య స్థితి, అందిస్తున్న ఆహారం, నీరు, తదితర అంశాలను రెగ్యులర్ గా పర్యవేక్షించేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ను నియమిస్తూ జిల్లా యానిమల్ హజ్బెండరీ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ అన్ని అంశాలను ఇవాళ జరిగిన విచారణ సమయంలో కమిషనర్ కు వివరించారు.

# అభివృద్ధిని కూల్చాలనుకోవడం.. అభివృద్ధి కాదు.. : అత్తిలి రాజు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పుష్కర్ ఘాట్, దేవిచౌక్, హాపీ స్ట్రీట్ వంటి ప్రజా సౌకర్యాలను ఎందుకు తొలగించాలనుకుంటున్నారు. కంబాల చెరువు దండి మార్చ్ పార్కును ఎందుకు మెయింటెనెన్స్ లేకుండా నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారు. ప్రజా వేదిక కూల్చిన తప్పుకే జగన్ అధికారం నుండి కూలిపోయాడు! ప్రజల పన్నుల సొమ్ముతో నిర్మించినది.. ప్రజలకే చెందింది! విజ్ఞతతో పరిపాలించండి ౹ ప్రతీకారంతో కాదు. ప్రభుత్వాలు మారిన ప్రతీసారి గత ప్రభుత్వ ఆనవాళ్లన్నీ చెరిపేయాలనే ధోరణి కొనసాగితే, ప్రజల అభివృద్ధి ఎప్పుడు సాధ్యం అవుతుంది. ఇప్పటికే రాజమండ్రి అభివృద్ధిలో రాష్ట్రంలోని పలు నగరాలతో పోల్చుకుంటే సుమారు 30 సంవత్సరాలు వెనకబడి ఉంది. ఈ పరిస్థితిలో ప్రతీకార చర్యలు కాదు ప్రజాస్వామ్య పరిపాలన మాత్రమే ముందుకు తీసుకువెళ్తుంద అని భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర నాయకులు, అత్తిలి రాజు రాజమండ్రి ప్రజా ప్రతినిధులకు ఓ ప్రకటనలో హితవు పలికారు.

# సిపిఐ ఎంఎల్ పార్టీ పొలిటికల్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమ సమాజ స్థాపనకు విప్లవ పోరాట బాటలో ముందుకు సాగడమే సరైన పరిష్కారమని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ పార్టీ పొలిటికల్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) పార్టీ పొలిటికల్ భవనం ప్రారంభోత్సవ సందర్భంగా వచ్చిన పార్టీ కార్యకర్తలకు, వృద్ధులకు, వికలాంగులకు స్వీట్స్ పళ్ళు వీరబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ దళిత,గిరిజన పేదల తరపున సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు. పీడిత ప్రజల విముక్తికి కోసం సిపిఐ ఎంఎల్ పార్టీ పనిచేస్తుందని పేద ప్రజల కోసం ప్రభుత్వ భూములను కేటాయించుటలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గత ఏడేళ్లగా ప్రభుత్వాలు పేద ప్రజలకు భూములు పంచుతామని చెప్పి నిరుపేద ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. పాలక వర్గాల కుట్రలను తిప్పికొట్టాలని సీపీఐ ఎంఎల్ పార్టీ కార్యదర్శి పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన సభలో నిరుపేద ప్రజలను తక్షణమే గుర్తించి రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని సామాజిక పేద వర్గల ప్రజలు స్వేచ్ఛగా బ్రతికేందుకు ఒక్కరికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని పంచాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నానని పలివెల అన్నారు. అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలాగే రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి సహకరించాలని డిమాండ్ చేస్తున్నానని వీరబాబు అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ భూములు పంచుతామని మాట ఇచ్చి మోసం చేయడంతో పేద ప్రజలు ఓడించారని నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే నేటి ప్రభుత్వానికి అదే గతి పడుతుందని వీరబాబు అన్నారు. మరి కొద్ది రోజుల్లోనే పేద ప్రజలకు ప్రభుత్వం భూములు పంచాలంటూ రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తాసిల్దార్ కార్యాలయాలను అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడం జరుగుతుందని పలివెల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నందమూరి చిట్టి స్వామి,జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు గోతం బాను,రాజానగరం నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు పలివెల జ్యోతి,వరదా దుర్గా ప్రసాద్,మేడిద సూర్య, పలువురు సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
బుధవారం, 26 నవంబర్ 2025
www.viswamvoice.com





# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివారి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం, గొలకోటివారిపాలెం గ్రామంలో కొలువుదీరి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి పంచమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో విశేషంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వార్షికోత్సవోత్సవలలో భాగంగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త గోలకోటి మాధవ్ తదితర సంఘం సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సేంద్రీయ వ్యవసాయంతో భావితరాలకు శ్రీరామరక్ష

**అన్నదాతల అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కృషి**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కముజువారిపాలెంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే మంగళవారం కొత్తపేట మండలం బిళ్ళకుర్రు శివారు కముజువారిపాలెంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కర్షకులను చైతన్యవంతులను చేసేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు.పురుగుమందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందని తెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు.మరలా అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతిక సాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ల ద్వారా మందులు, ఎరువులు పిచికారీ చేయడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కొబ్బరిలోనే 20 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. అరటికి సంబంధించి 10 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. డైరీలు పెట్టుకోవచ్చని సూచించారు. రైతు కుటుంబానికి సంధించిన మహిళలకు, పిల్లలకు సబ్సిడీ మీద రుణాలు ఇచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. వీటిపై అవగాహన కోసం వారం పదిరోజుల్లో రావులపాలెం లో ఒక ఆఫీసు తెరుస్తామని తెలిపారు. నాలుగు మండలాల వారు అక్కడకు వెళ్లి ఆ విషయాలు తెల్సుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. ఒక బస్తా యూరియా బదులు ద్రవ జీవామృతం వాడితే మంచిదన్నారు. ఎరువుల ఖర్చు, పెట్టుబడి ఖర్చు తగ్గిస్తే తగిన ఆదాయం లభిస్తుందని ఆ దిశగా రైతులు ఆలోచించాలని సూచించారు.

**33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ సబ్ స్టేషన్‌కు**

# శంకుస్థాపన చేసిన ఎంపీ హరీష్ బాలయోగి ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలోని నక్కా వారి పేటలో 3 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రెడ్డి అనంతకుమారి, బండారు శ్రీనివాస్‌లతో కలసి శంకుస్థాపన చేశారు. ఎటువంటి అంతరాయం లేకుండా ప్రజల అవసరాలకు విద్యుత్ ను సరఫరా చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# తుఫాన్ బాధితులకు ఆర్థిక సహాయం చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామంలో దళిత బహుజన రిషోర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అల్లాడి దేవ్ కుమార్ ఆధ్వర్యంలో మొంథా తుపాను బాధితులకు బ్యాంకు ఖాతాలలో నగదు జమ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఢిల్లీ కి చెందిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా. హెన్నా పాల్గొని బోడసకుర్రు గ్రామ మహిళలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం 122 మంది గ్రామ మహిళలకు ఒక్కొక్కరికి రూ. 4 వేల 500 చొప్పున ఖాతాలకు నగదు సంబంధించి పత్రాలను డా. హెన్నా, గ్రామ పంచాయతీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు, దళిత బహుజన రిషోర్స్ స్టేట్ కో ఆర్డినేటర్ హేమలత లు అందజేశారు. గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరావు మాట్లాడుతూ దళిత బహుజన రిషోర్స్ వారు తుఫాన్ బాధితులు కు సహాయ సహకారాలు అందిం చాలని ఉద్దేశ్యంతో మా గ్రామంలో 125 కుటుంబాల మహిళలను గుర్తించి ఆర్థిక సహాయం అందించ టం సంతోషంగా ఉందన్నారు. మా గ్రామ ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు బత్తుల సునీత, మట్టా జయలక్ష్మి, మట్టపర్తి నాగమణి, అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొంతు హరి కృష్ణ విప్పర్తి రామకృష్ణ,భూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ అంతిమ యాత్రలో పాల్గొన్న ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మండపేట మున్సిపల్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చుండ్రు శ్రీ వర ప్రకాష్ అంతిమ యాత్రలో ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తో కలిసి పాల్గొన్నారు. తొలుత పార్టీకి విశిష్ట సేవలు అందించిన ప్రకాష్ పార్థివ దేహానికి పార్టీ జెండా గౌరవంగా కడసారి వీడ్కోలు పలికారు.

# రీ సర్వే జరుగుతున్న గ్రామములు పని తీరు పరిశీలన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డైరెక్టర్ సర్వే సెట్టిల్మెంట్ రోనంకి కుర్మనాథ్ వారి ఉత్తర్వుల ప్రకారం రీ సర్వే జరుగుతున్న గ్రామములు పని తీరు పరిశీలించుటకు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వారు డైరెక్టర్ సర్వే వారి కార్యాలయం, మంగళగిరి నుండి వచ్చి నవంబర్ 25 న అంబేద్కర్ కోనసీమ జిల్లా లో పని చేస్తున్న మండల సర్వేయరులు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్లు అందరికి మొదటి విడత, రెండవ విడత, మూడవ విడత రీ సర్వే పనులను సమీక్ష జరిపి ఉన్నారు, పెండింగ్ లో వున్నా జాయింట్ ఎల్ పి ఎమ్ ఎస్, జాయింట్ ఫిష్ ట్యాంక్, వెబ్ ల్యాండ్స్ కరెక్షన్ కేసు లను నిర్ణీత టైమ్ లో ముగించవలెను అదేవిదంగా ఫైనల్ ఆర్ ఓ ఆర్ పూర్తి అయిన గ్రామాలను వెబ్ ల్యాండ్ 2.0 నందు పోర్టింగ్ చేయవలెను అని తెలిపియున్నారు తదుపరి మూడవ దశ లో రీ సర్వే పూర్తి అయ్యిన అల్లవరం మండలం తాడికొన గ్రామ రికార్డులను పరిశీలించి తగు ఆదేశములు ఇచ్చి యున్నారు తదుపరి ముమ్మిడివరం సర్వే కార్యాలయం ను ఆఫీస్ స్టాఫ్ తో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు ఇచ్చి యున్నారుఈ సమావేశం ను నిర్వహిం చిన వారు రీజినల్ జాయింట్ డైరెక్టర్ సి హెచ్ వి ఎన్ కుమార్ , ఎ డి సర్వే కె ప్రభాకర్, ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే,ఎమ్ శ్రీనివాస్, డిప్యుటీ ఇన్స్పెక్టర్ అమలాపురం, జె యామిని సుధా, కొత్తపేట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఎన్ ప్రభాకర్, రామచంద్రపురం డిప్యుటీ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస్, సమావేశంనకు హాజరయ్యారు.

# మంచి చిత్రాలకు ఆదరణ ఎప్పుడూ ఉంటుంది

**కేరళను తలపించే కోనసీమ, గోదావరి జిల్లాలు - నూతన సినిమా షూటింగ్ లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు సుభాష్, దుర్గేష్**






**మలికిపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని, మంచి కథతో సమాజాన్ని జాగృతం చేయవచ్చని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సినిమా టోఫిగ్రఫీ , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో రామ్కి ప్రొడక్షన్ నెంబర్ వన్ సౌజన్యం లో తెరకెక్కుతున్న "రాజి" (నో కాంప్రమైజ్ ట్యాగ్ లైన్ ) నూతన చలనచిత్ర షూటింగ్ కార్యక్రమంలో ఇరువురు మంత్రులు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. తొలుత మలికిపురం చంటి రాజుగారి విల్లాస్ సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ చిత్రంలో హీరోగా రామ్ కి, రెండవ హీరోగా సందీప్, నటిస్తుండగా, హీరోయిన్ గా జయశ్రీ బర్మన్ (అస్సాం) తొలిసారిగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకునిగా గెద్దాడ ప్రసాద్ కాగా, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జబర్దస్త్ టీం నుంచి జూనియర్ ఆర్టిస్టులు నటిస్తున్నారు. అనంతరం మంత్రులు వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్ లు మాట్లాడుతూ సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారన్నారు. ఇంటిల్లపాది సంతోషంగా చూసే సినిమాలు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా కేవలం కథ కాదని ప్రేక్షకులను ఆలోచింపజేసే ప్రయత్నంగా ఉండాలన్నారు. ప్రతి సినిమా ఒక కొత్త ప్రయాణమని, ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవాలని ఆశిస్తున్నామన్నారు. కేరళ ను తలపించే కోనసీమ, గోదావరి జిల్లాల అందాలు చలనచిత్ర షూటింగ్లకు అనుకూలమని అన్నారు. కార్మికులకు సోషల్ సెక్యూరిటీ కోడ్ అమలు చేస్తామన్నారు. సోషల్ సెక్యూరిటీ కార్మికుల జీవితాలకు భరోసాగా నిలుస్తుంది అన్నారు. అనంతరం మంత్రులు రామ్ కి ప్రొడక్షన్ నెంబర్ వన్ క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, చలనచిత్ర నటీనటులు, కాంగ్రెగుల రాము తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబునాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంత రించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని,

# మరోసారి టీడీపీ పట్టణ అధ్యక్షులుగా తిక్కిరెడ్డి నేతాజీ

**వీర్ని శేషుబాబు ఆధ్వర్యంలో నేతలకు సత్కారాలు..**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షునిగా మరోసారి తిక్కిరెడ్డి నేతాజీ నియామకం పట్ల పట్టణ దేవాంగులు వీధిలో శ్రీ కామాక్షి జ్యుయలరీ అధినేత పట్టణ టిడిపి పార్టీ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వీర్ని శేషుబాబు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొని సోమవారం ఘనంగా నేతాజీ ని సన్మానించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు. వారితో పాటు అమలాపురం అది గణపతి వర్తక సంఘం అధ్యక్షులుగా ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శి గా యర్రంశెట్టి మూర్తి చావ్వకుల కృష్ణ నియమించారు. విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘము అధ్యక్షులు మానేపల్లి సత్య ప్రకాష్ కార్యదర్శి కర్రీ నారాయణ రావు కొసధికారి అళ్ళాక వాసుబి సి సంఘము నాయకులు పలివెల శ్రీనివాసు కట్టోజు సుబ్బారావు వారందరిని వీర్ని శేషుబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసంశెట్టి చినబాబు,బోనం సత్య వరప్రసాద్,భాస్కర్ల రామకృష్ణ,జంగా అబ్బాయి వెంకన్న,తాళాబత్తుల అప్పలాచార్యులు,అనుపోజు శ్రీను ఆవుపాటి వేణుగోపాల్,చింతలపూడి సత్తిబాబు,ఒంటెద్దు స్వామినాయుడు, పలివెల శ్రీను,కట్టుజో సుబ్బారావు, అమలాపురం బులియన్ వర్తక సంఘ అధ్యక్షులు ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి,చవ్వాకుల కృష్ణ,యర్రంశెట్టి మూర్తి. నాయకులు రేకపల్లి సూరిబాబు,మానేపల్లి సత్య ప్రకాష్,అల్లక వాసు. వీర్ని భీమరాజు కర్రీ నారాయణరావు. అరిపాక బాబీ పుల్లేటికుర్తి భాస్కరరావు వరద సత్యనారాయణ పాల్గొన్నారు.

# క్రీడలతోపాటు చదువులో రాణించాలి : డీఈవో షేక్ సలీం భాషా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీడలతోపాటు చదువులలో రాణిస్తేనే బంగారు భవిష్యత్ ఉంటోందని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాషా అన్నారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అమలాపురంలో మంగళవారం ఆయన అభినందించారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) నిర్వహిస్తున్న జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన నిమ్మకాయల చారిష్మా సాయి రుత్వితోపాటు రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన తూర్పు గోదావరి జిల్లా జట్టుకు చెందిన శిరీషా, అల్లం కామాక్షిలను డీఈవో అభినందించారు. వాగ్దేవి స్కూల్‌లో డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపల్ శిష్ఠి శ్రీరామచంద్రపురం, హెచ్‌ఎం పిచ్చిక సుబ్రహ్మణ్యం, అంబాజీపేట మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ కె.ఆదిలక్ష్మి, పీడీలు తోట రవి, గారపాటి శ్రీదేవి, పీఈటీ రాజేష్‌లు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ పర్యటనకు ప్రతిష్టాత్మక ఏర్పాట్లు

**ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**



**మలికిపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటన నేపథ్యంలో మలికిపురం మండలం, కేసనపల్లి గ్రామంలో చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించిన పలు కీలక అంశాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను, సభ జరగబోయే ప్రదేశాలను ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా పరమైన లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాన్వాయ్ ట్రయల్ రన్ పర్యటనలో భాగంగా ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా ఉండేందుకు, ముందు జాగ్రత్త చర్యగా కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. సిబ్బందికి దిశానిర్దేశం బందోబస్తు విధులకు హాజరైన ఉన్నతాధికారులు, సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు. విధుల్లో అలసత్వం వహించరాదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అదే సమయంలో భద్రత విషయంలో రాజీపడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ , డిఎస్పీలు, సి.ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సమనసలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థినీలకు ఘన సన్మానం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి/ సమనస నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుబ్బల నాగ సత్యనారాయణ ని, పదవ తరగతి విద్యార్థులైన ఉండ్రాజవరపు భవ్యశ్రీ జ్యోత్స్న, సోరపల్లి శశివదనలను పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ఘనంగా సన్మానించియున్నారు. ఈనెల 18 నుండి 23 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ లో జరిగిన 52వ రాష్ట్రీయ బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున పాల్గొని, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అందరి అభినందనలు చూరగొన్నారు. ఈ ఎగ్జిబిషన్లో భారతదేశంలో వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన సుమారుగా 267 ప్రాజెక్టులలో ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లిన మల్టీపర్పస్ సైకిల్ మిల్ అక్కడ ప్రభుత్వ అధికారుల, సైంటిస్టుల, రాజకీయ నాయకుల అభిమానాన్ని పొంది వారిచే మన్ననలు పొందిన సందర్భంగా ఈ టీముకు పాఠశాల, విద్యా కమిటీ తాజా మాజీలు వీరిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు పాఠశాల కమిటీ చైర్మన్ ఎలిపే ముత్యాలబాబు అధ్యక్షత వహించగా పాఠశాల మాజీ చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు సదాశివుడు , కె.రమేష్ , పరమట బీమామహేష్ విద్యార్థినిల తల్లిదండ్రులు, గిడుగు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానోపాధ్యాయుల్ని విద్యార్థినిలను అభినందించారు. గిడుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వెండి మెడల్స్ ఇస్తానని సభాముఖంగా ప్రకటించారు. గత సంవత్సరం పాఠశాల ప్రథమంగా వచ్చిన విద్యార్థులకు ఆయన 20 గ్రాముల వెండిమెడలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బడుగు సత్యనారాయణ, ఫస్ట్ అసిస్టెంట్ శ్రీ అడబాల శ్రీనివాసరావు , టి ఎన్ వి సుబ్రహ్మణ్యం , ఎస్ రాజేశ్వరి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు తీసుకెళ్లడానికి ఎంతగానో సహకరించిన పాఠశాలకు పీడీ విఘ్నేశ్వరుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ఉన్న పాఠశాలను జాతీయ స్థాయిలో నిలిపినందుకు గ్రామస్తులందరి తరుపున ఉపాధ్యాయులని ప్రధానోపాధ్యాయులవారిని వారి సేవలను కొనియాడుతూ సమనస సర్పంచ్ పరమట శ్యామ్ వన్నె చింతలపూడి సర్పంచ్ నక్కా రాజారత్న నాగవాణి, ఎంపీటీసీ సభ్యులు నాగమణి విష్ణు ప్రసాద్ అభినందనలు తెలియజేశారు.

# శంఖవరం సుబ్రహ్మణ్యేశ్వరుడు వరుడాయెనే... !

## భక్తులకు కనువిందు చేసిన పాల కావడి ఉత్సవం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కుమారస్వామి సర్పరూపంలో భూలోకానికి ఈ మార్గశిర శుద్ధ షష్టి నాడు అడుగు పెట్టిన రోజు సుబ్రహ్మణ్య షష్టిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ అలాగే ఈ మార్గశిర శుద్ధ షష్టి నాడే దేవసేనతో సుబ్రహ్మణ్య స్వామికి వివాహాన్ని దేవేంద్రుడు జరిపించాడు. అందుకనే ఈ రోజును సుబ్రహ్మణ్య షష్టి అని జరుపుతారు. ఈ రోజు హిందువులకు అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యమైన దినం. దీంతో ఈ మంగళవారం అన్ని చోట్లా సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాలు పెండ్లి వేడుకలకు ముస్తాబు అవుతున్నాయి. ఈ క్రమంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్వామి, అమ్మ వార్లను పెళ్లి కుమారుడు, పెళ్ళి కుమార్తెలుగా అలంకరించి వివాహానికి అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేసారు. షష్టి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. బొండా ఫణీంద్ర, రమ్య దంపతుల చేత గణపతి పూజతో ప్రారంభించి ఉత్సవమూర్తులకు పుణ్యాహవచనం, రక్షాబంధన ధారణ, విశేష పూజలను ఆలయ అర్చకులు చదువుల సాయికుమార్ శర్మ నిర్వహించారు. ఈ సిద్ధపాటు కార్యక్రమానికి హాజరైన ముత్తయిదువులు అందరూ బుధవారం జరిగే స్వామి, అమ్మవార్ల వివాహ వేడుకను పురస్కరించుకుని ఆలయ ఆవరణలో పసుపు దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముత్తైదువులకు తాంబూలాలను ఫణీంద్ర, రమ్య దంపతులు అందజేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పాల కావిళ్ళతో ఊరేగిస్తూ గ్రామోత్సవాన్ని నిర్వహించి భక్తులు, ప్రజలకు కనువిందు చేశారు. ఈ గ్రామోత్సవం అనంతరం భక్తుల సమక్షంలో మూలవిరాట్ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. నీరాజనం, మంత్ర పుష్పాలతో స్వామి, అమ్మ వార్లను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. బొండా జగదీష్, రాణి దంపతుల చేతుల మీదుగా భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి ప్రధానకర్త, ప్రోత్సాహకులు దాసరి లోవరాజు మాట్లాడుతూ 26 న బుధవారం షష్టి పురస్కరించుకుని ఆలయం వద్ద భక్తులు అందరికీ మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహిస్తామని, అదే రోజు రాత్రికి స్వామి, భక్తుల సమక్షంలో స్వామి, అమ్మ వార్లకు దివ్య కళ్యాణం భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తా మన్నారు. అనంతరం బాణా సంచా కాల్చుతామని లోవరాజు తెలిపారు. ప్రతీ సంవత్సరం భక్తులు, ప్రజల సహకారం, విరాళాలతోనే శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు / షష్టి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నామని దాసరి లోవరాజు తెలిపారు.

# అఖండ జనసంద్రంలో ప్రకాష్ అంతిమయాత్ర...

## నమ్ముకున్న వారికి కొండంత అండగా నిలబడే నాయకుడిని కోల్పోయాం.. - మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆవేదన...





**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్, తణుకు నియోజకవర్గ పరిశీలకులు చంద్రు శ్రీ వరప్రకాష్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు సందర్శనార్థం దాసిరెడ్డి వారి వీధిలో గల వారి స్వగృహం నందు భౌతికకాయాన్ని ఉంచారు. మంగళవారం ఉదయం అమెరికాలో ఉంటున్న వారి తనయుడు రాజీవ్ కిరీటి స్వగృహానికి చేరుకోగానే ప్రకాష్ అంతిమయాత్ర ఉదయం 9 గంటల నుండి విశేష జనసంద్రం మధ్యలో ప్రారంభమైంది. తొలుత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినాయకత్వ ఆదేశాల మేరకు అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాదూర్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు లు కలిసి తెలుగుదేశం పార్టీ జెండాను పార్థివ దేహం పైకప్పి నివాళులు అర్పించారు. ఏడిద సంఘమేశ్వరం లోని హిందూ స్మశాన వాటికలో సాంప్రదాయబద్ధంగా చంద్రు శ్రీ వర ప్రకాష్ అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో ఆయన అభిమానులు, స్నేహితులు,అత్యంత సన్నిహితులు వారి మాటల్లో మాకు ఏ సమస్య వచ్చినా ఒక్క ఫోన్ కాల్ లో పరిష్కరించే వారని అందరివాడుగా, పెద్దలకు పెద్ద తరహాగా, యువకులకు స్నేహితుడిగా, విద్యార్థులకు ప్రోత్సాహకుడిగా, స్నేహపూర్వకమైన కలుపుగోలు తనంతో తలలో నాలుకలా మెలిగిన శ్రీ వరప్రకాష్ తన రాజకీయ జీవితకాలంలో మచ్చలేని మహారాజులాగా పరిపాలన దక్షతతో విలువలతో కూడిన రాజకీయాలతో తనదైన శైలిలో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఐదేళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారంటేనే ఎన్నో విమర్శలు వినిపిస్తుంటాయి. కనీసం ప్రతిపక్షాలు అయినా కొన్ని సమస్యలను భూతద్దాలలో పెట్టి చూస్తాయి. అయితే ప్రకాష్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న 2014 నుండి 2019 వరకు ఆయనపై ఒక్క విమర్శ కూడా తావులేకపోవడం అద్భుతమనే చెప్పాలి. ఆయన ఐదేళ్ల పరిపాలనలో ఎక్స్ ఆఫీషియోగా వేగుళ్ళ జోగేశ్వరరావు సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి లో పరుగులు పెట్టించారు. మరోవైపు ప్రతిపక్షాలతో సైతం ఆయన ఎంతో సన్నిహితంగా ఉండేవారు. అజాత శత్రువు గా గుర్తింపు దక్కించుకున్నారు. ఆయనకి మనిహారంగా నిలిచిన ధైర్యం, ప్రజలకు పార్టీ కార్యకర్తలుకు మంచి చేయాలనే తపనే శ్రీ వర ప్రకాష్ కి వెలకట్టలేని అభిమానులను సంపాదించిపెట్టాయి. వెయ్యి నోళ్లు పొగడగా వేలాది మంది అభిమానుల మనస్సుల్లో చోటు దక్కించుకున్న ఆయన లేరన్న వార్తను ఎవ్వరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ అంతిమయాత్రలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు తండోపతండాలుగా వచ్చి కన్నీటి వీడ్కోలు తో సాగనంపారు.

# తెలుగుదేశం పార్టీ గూటికి చేరిన వైసీపీ నాయకులు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలంలో వైఎస్ఆర్సిపికి పెద్ద షాక్ తగిలింది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని మంత్రి సుభాష్ తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాళ తీసింది అని, ఆ నష్టాలను పూరించి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు గాడిలో పెట్టారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నూతన పరిశ్రమలు ఏర్పాటు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారంతా క్రమశిక్షణ, ఐకమత్యంతో మిగిలిన నాయకులను కలుపుకొని ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

**వైసీపీ ఇన్చార్జి వైఖరితోనే రాజీనామా**

సీఎం చంద్రబాబు విజన్, మంత్రి సుభాష్ పనితీరు బాగా నచ్చిందని, రామచంద్రపురం నియోజవర్గం వైసీపీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ అవలంబిస్తున్న వైఖరి, ఒంటెద్దు పోకడలను సహించలేక పార్టీకు రాజీనామా చేసి మంత్రి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు కె గంగవరం మండల, రామచంద్రపురం నాయకులు వెల్లడించారు. వైసీపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పనితీరు తమను ఆకట్టుకున్నాయని ఇకనుంచి మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో కుడుపూరు గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు, గుడిగండ్ల గ్రామ సర్పంచ్ పిల్లి దొరబాబు, తాళ్లపూడి, పేకేరు ఎంపీటీసీ కోట రామకృష్ణ, కూళ్ల ఎంపీటీసీ పిల్లి దుర్గాప్రసాద్, గంగవరం మండలం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షులు జుత్తుక శ్రీనివాస నాగేంద్రప్రసాద్, పేకేరు నుంచి చిట్టూరి శ్రీనివాస్, రామచంద్రపురం 20 వార్డు నాయకుడు సూరంపూడి సుబ్రహ్మణ్యం తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# పంచముఖ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గోలకోటివారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారిని అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి దర్శించుకున్నారు. హంస వాహన సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### ఏనుగుమహల్‌లో పలు అభివృద్ధి పనులను

# ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట గ్రామంలోని ఏనుగుమహల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రెడ్డి అనంతకుమారి, బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణలతో కలిసి ఎంపి హరీష్ ప్రారంభించారు. బండారు సత్యానందరావు నగర్ హ్యాచ్ ను, అక్షర పిల్లల పార్కును, రైతు సేవా కేంద్రాన్ని, వెల్నెస్ సెంటర్, డ్రెయిన్లు, గ్రావెల్ రోడ్డు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించారు.

# వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరం మండలం, పసలపూడి గ్రామంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి ఉత్సవాల లో భాగంగా స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని ఆలయ చైర్మన్ చింతా నాగ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రోక్తవిధానంలో సాంప్రదాయబద్ధంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మామిడిపల్లి గోపాలకృష్ణ గణేష్ శర్మ రామ శర్మ అర్చకత్వం వహిస్తూ లేదు మంత్రాల మధ్య కల్యాణ క్రతువును చింతా దేవసూర్య శివప్రసాద్ రెడ్డి, లీల జయ భారతి దంపతులు పీటల మీద కూర్చుని నిర్వహించారు. పలు ప్రాంతాలనుండి చేరిన భక్తులు స్వామి వార్లకు తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి పారిశ్రామికవేత్త చైతన్య రాజబాబు, డాక్టర్ గిరిబాల, పదాల అబ్బా రెడ్డి, తదితర భక్తులు పాల్గొన్నారు.

# మండల సమైక్యలో ఆన్లైన్ జెండర్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం..

## మహిళా సమైక సంఘ అధ్యక్షులుచే జండర్ ప్రతిజ్ఞ చేయించిన ఏపిఎం సత్యనారాయణ..



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు అన్నిటిలోనూ సమానమే అంటూ వారికి ఏ ఇబ్బంది కలిగిన వెంటనే గ్రామ సంఘాల అధ్యక్షులు ద్వారా తెలియపరిస్తే తగు న్యాయం చేయడానికి ఇలాంటి ఆన్లైన్ జెండర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఇవి మహిళలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఏపీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల సమైక్య శ్రీ శక్తి భవన్ యందు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి డిసెంబర్ నెల 23 వరకు సుమారు నెలరోజులపాటు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే కార్యక్రమం అనంతరం ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య గ్రామ సంఘ అధ్యక్షులు, సీసీలు , అకౌంటెంట్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వచ్చిన సమైక్య గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు సిబ్బందిచే జెండర్ ప్రతిజ్ఞ ను ఏపీవో చేయించారు.

# మహిళలను హింసించడం హక్కుల ఉల్లంఘనే.. : సిడిపిఓ లక్ష్మి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** పురుషులతో సమానంగా మహిళ అన్ని రంగాల్లో తమ శక్తి నిరూపించుకుంటున్నా ఆమెపై హింస, అణచివేత, వివక్షత కొనసాగుతూనే ఉన్నాయని ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని సిడిపిఓ వై. లక్ష్మి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస నిరోధక దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు మానసిక, శారీరక, లైంగిక, ఆర్థిక హింసకు బలవుతున్నారని అన్నారు. ఈ హింసకు వయసు, విద్య, ఆర్థిక స్థోమత బేధం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న హింసను నియంత్రించడానికి పలు చట్టాలు ఉన్నాయన్నారు. వాటిపై మహిళ లు అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తుందని లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్ .శ్రీ నగేష్ ,బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాగు పద్ధతులు అవలంబించాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతులు అందరూ ఆధునిక సాగు పద్ధతులును విధిగా అవలంబించాలని శంఖవరం మండల వ్యవసాయ అధికారి పడాల గాంధీ సూచించారు. రైతన్నా.... మీకోసం కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అరెంపూడి, నెల్లిపూడిలో బృంద సభ్యులు చేపడుతున్న కార్యక్రమాన్ని పర్యవేక్షించి రైతులకు నీటి సంరక్షణ, డిమాండ్ ఆధారిత సాగు పద్ధతులు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఫుడ్ ప్రోసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి అంశాల గూర్చి వివరించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని క్లస్టర్లలో రైతన్నా....మీకోసం కార్యక్రమాన్ని శనివారం వరకు నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ సహాయకులు జగదీశ్, రాజు, బృంద సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### సత్తా చాటిన ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థులను

# అభినందించిన అధినేత దాసం శేషారావు



**ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** భేటీ బచావో -భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా జిల్లా శిశు సంక్షేమం మరియు మహిళా అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఉన్న శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినులు మేడిబోయిన దేవి ఐశ్వర్య మరియు కొప్పన చంద్రిక ఎంపికై కలెక్టర్ సగిలి షన్మోహన్,ట్రైనీ కలెక్టర్ మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చేతుల మీదుగా ధ్రువ పత్రాలు అందుకున్నారు.మంగళవారం పాఠశాలకి వారికి వచ్చిన మెమెంటో మరియు మెరిట్ సర్టిఫికేట్‌ను అధినేత దాసం శేషారావుకి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు బాలలలో అవగాహన,అనుభవాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ,లీడ్ కోఆర్డినేటర్ ముద్దు రాణి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, జువ్వల స్వామి,చోడిశెట్టి మనీషా,నల్లా నూకరాజు తదితరులు విద్యార్థినీలను అభినందించారు.

# సూర్యకాంతం జ్ఞాపకార్థం వందమందికి అన్నదాన సేవ



**సామర్లకోట రూరల్, వేట్లపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామంలో అందరికీ సానుభూతి,సేవాభావం కలిగిన మహిళగా పేరుగాంచిన కొమ్మన బోయిన (సత్తిరాజు) సూర్యకాంతం జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు చేపట్టిన సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.సూర్యకాంతం మధుర జ్ఞాపకాలను సజీవంగా నిలబెట్టేందుకు ఆమె కుమారులు తాతారావు, అప్పలరాజు, శంకర్రావు, రాజబాబు, కోడళ్ళు, కుమార్తె, అల్లుళ్లు, మనవాళ్లు సమిష్టిగా ముందుకు వచ్చి సామాజిక సేవలో భాగంగా అన్నదానాన్ని నిర్వహించారు.కాకినాడ జిల్లా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు వందమందికి అన్నదానం చేయగా, రోగులు వారి సహచరులు ఈ సేవను ప్రశంసించారు. హాస్పిటల్ సిబ్బంది కూడా కుటుంబ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ"మా అమ్మ సూర్యకాంతం అందరికీ అండగా, ఆప్యాయంగా ఉండేవారు.ఆమె సేవాస్ఫూర్తినే మా మార్గదర్శకంగా తీసుకుని ప్రతి ఏడాది ఆమె జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటాం" అని తెలిపారు. ప్రాంత ప్రజలు సూర్యకాంతం కుటుంబం నిర్వహించిన సేవాయజ్ఞాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకూ ఆదర్శంగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు.

### డిగ్రీ కళాశాల ఆవరణంలో ఉన్న

# మార్చురీ తొలగింపుకు జమాల్‌ఖాన్ చొరవ



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని ఎర్రంపేట గ్రామ చివరన నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మనపటి నుండి నిర్మించబడిన మార్చురీ శవపంచనామ గది ఉండడంతో విద్యార్థులు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. ఈ సమస్యను స్థానిక టిడిపి మండల అధ్యక్షులకు తెలియజేయగా సంబంధిత అధికారులతో మంగళవారం నాడు అధికారులను కలిసి శవ పంచానామ గదిని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటి రెడ్డిని కలిసి పంచనామ గదిని ఆసుపత్రి ఆవరణలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న శవ పంచనామా గది ని తొలగించి వేరే చోట నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రత్నమణిక్యం. సల్మాన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ఎన్డీఏ ధ్యేయం : నాదెండ్ల

## నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమని రైతు గుండెల్లో నమ్మకం కలిగించే విధంగా రైతు ప్రజా సంక్షేమ పరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖమంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం రాజానగరం మండలం సంపత్ నగరంలో రైతు సేవకేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తదితరులతో కలిసి సందర్శించారు. అనంతరం రైతులతో, రైతు సేవాకేంద్రం సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గోనె సంచులు లేకపోవడం, దూరప్రాంత మిల్లులకు లింక్ చేయడం వంటి సమస్యలతో రైతుల ఇబ్బందులు పడ్డారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం హయాంలో రైతులకు చెల్లించ వలసిన బకాయిలు 1,674 కోట్లు, రైస్ మిల్లర్లకు బకాయిలు1,100 కోట్లు ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమై ఉందని, రాజానగరం నియోజకవర్గంలో 1.24 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి నమోదు అయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి, కొనుగోలు చేసిన నాలుగు గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బు జమ చేస్తామని నాదేండ్ల స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో రైతు లకు రెండు పంటలు విజయవంతంగా సాగు చేశారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసి వారి వేలి ముద్రలు తీసుకున్న రెండు గంటల్లో నగదు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఆర్డీవో ఆర్ కృష్ణనాయక్, డిఎస్వో వి పార్వతి, డిఎంసిఎస్ బి గణేష్‌కుమార్, డిసివో ఎం వెంకటరమణ, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబీ, సివిల్ సప్లైస్ చైర్మన్ తోట సుదీర్, పెందుర్తి అభిరామ్, పలువురు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానవృద్ధిని జీవన విధానంగా మార్చుకున్న ప్రముఖ డాక్టర్ రామారెడ్డి

## విద్యాభ్యాసజీవితంలో మరో అద్భుత అధ్యాయం - 73ఏళ్ళు .. 73డిగ్రీలు .. - డాక్టర్ రామారెడ్డిది విరామం లేని ప్రయాణం - ఇవేమీ అల్లాటప్పా కోర్సులు కాదన్న హర్షకుమార్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుదీర్ఘకాలంగా విద్యను విశ్వసిస్తూ, నిరంతరంగా అభ్యసిస్తూ, జ్ఞానవృద్ధిని జీవన విధానంగా మార్చుకున్న ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కర్రి రామారెడ్డి మరో అరుదైన విద్యా మైలురాయి అధిగమించారు. ఇప్పటికే పలు భిన్నమైన డిగ్రీలు సాధించిన ఆయన దేశంలో పేరుగాంచిన ఐఐటి సంస్థలు నిర్వహించే ఎన్.పి.టి.ఈ.ఎల్. కోర్సులు పూర్తిచేయడంపై దృష్టి సారించి ఒకే సెమిస్టర్ లో 12కోర్సులు పూర్తిచేసి రికార్డు సృష్టించారు. అంతేకాదు ఫలితాలలో చూస్తే, 8కోర్సులు పరమ విశిష్ట శ్రేణి(ఎలైట్ ప్లస్ గోల్డ్) లోనూ, 4కోర్సులు విశిష్ట శ్రేణి(ఎలైట్ ప్లస్ సిల్వర్) లోనూ ఉత్తీర్ణత పొంది, వరుసగా మూడోసారి మెగాస్టార్ సాధించి, హ్యాట్రిక్ కొట్టారు. ఒక పక్క వైద్య వృత్తిలో ఉంటూ సైకియాట్రీ, సైకాలజీ, ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, న్యాయశాస్త్రం, ఎడ్యుకేషన్, ఆంగ్లసాహిత్యం, లైబ్రరీ సైన్స్, యోగా థెరపీ, జర్న లిజం, కామర్స్, పొలిటికల్ సైన్స్ ఇలా అనేక విభాగాలలో, ఇప్పటికే విశేషాధ్యయనం ద్వారా సంపాదించిన మొత్తం డాక్టరేట్లు, పీజీలు, డిగ్రీలు, డిప్లొమాలు, సర్టిఫికెట్ కోర్సులు, తాజాగా సాధించిన 12 సర్టిఫికెట్ కోర్సులతో కలిసిమొత్తం 73కు చేరుకున్నాయి. డా. రామారెడ్డి వయస్సు 71ఏళ్ళు అయినప్పటికీ రికార్డులప్రకారం 73ఏళ్ళు. నిరంతర అధ్యయనం, క్రమశిక్షణ, ఆసక్తి కేవలం వ్యక్తిగత విజయాలు మాత్రమే కాదు, విద్యపట్ల స్ఫూర్తిదాయకమైన సందేశం కూడా అని చెప్పక తప్పదు. ఈనేపథ్యంలో మానస హాస్పిటల్ పైన మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డా. రామారెడ్డి మాట్లాడుతూ తానూ పూర్తిచేసిన డిగ్రీలు, పీజీలు, సర్టిఫికెట్ కోర్సులు ఏదీ కూడా అయాచితంగా వచ్చిందో, గౌరవపూర్వకమైన నామమాత్రపు అర్హతో కాదని చెప్పారు. ప్రతి సర్టిఫికేషన్ పూర్తిగా పరీక్షల ఆధారంగానే సంపాదించిన వేనని . పూర్తి సామర్థ్యంతో, శ్రమతో సాధించినవే. కష్టార్జితం, ఇష్టార్జితం అని ఆయన స్పష్టంచేసారు. కాన్పూర్, రూర్కెలా, ఖర్గపూర్ ఐ ఐ టి లనుంచి మూడేసి కోర్సులు, గౌహతి ఐ ఐ టి నుంచి రెండు కోర్సులు, మద్రాస్ ఐ ఐ టి నుంచి ఒక కోర్సు వెరసి ఈ ఏడాది జులై - డిసెంబర్ మధ్య జరిగిన సెమిస్టర్‌లో 12ఎన్. పి.టి.ఈ.ఎల్. కోర్సులు పూర్తిచేసినట్లు ఆయన వివరించారు. ఇందులో 9కోర్సులలో టాపర్ గా నిల్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు మెగాస్టార్ అర్హత సాధించగా వరుసగా మూడవ సెమిస్టర్కు కూడా మెగాస్టార్ అర్హత వచ్చిందని ఆయన ఆనందం వ్యక్తంచేసారు. అన్ని పరీక్షలు రాజమహేంద్రవరంలోని రాజీవ్ గాంధీ కళాశాల కేంద్రంలో నిర్వహించబడ్డాయని, చాలా కఠిన నిబంధనల నడుమ పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందని డారామారెడ్డి పేర్కొంటూ కళాశాల నిర్వాహకులు , మాజీ ఎంపీ జివి హర్షకుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే



సెమిస్టర్ లో 16కోర్సులు పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు డారామారెడ్డి తెలిపారు. విద్యాభ్యాసానికి వయస్సు కేవలం సంఖ్య మాత్రమేనని, నేర్చుకోవడం జీవితాంతం కొనసాగించవచ్చని ఆయన చెప్పారు. ఇలా కోర్సులు చేయడం ద్వారా యంగ్ లైఫ్‌ని పొందుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. హర్షకుమార్ మాట్లాడుతూ డా రామారెడ్డి చేసినవేమీ అల్లాటప్పా కోర్సులు కాదన్నారు. ఎన్. పి.టి.ఈ.ఎల్.ఐ ఐ టి ల ఆధ్వర్యంలో ఉండే కఠినమైన ఆన్లైన్ కోర్సుల పరీక్షలు రాయడం అద్వితీయ విషయమన్నారు 70 ఏళ్ల వయస్సు దాటిన తరువాత కూడా ఇంతటి తీవ్ర అధ్యయనం చేయడం అరుదైన విషయమని, ఇది ప్రజలకు, భావితరాలకు స్ఫూర్తి అని ఆయన అభినందించారు. ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ డా రామారెడ్డి ఇష్టంగా, నిష్ఠగా అధ్యయనం చేస్తున్నారని, ఇది విరామం లేని ప్రయాణమని పేర్కొన్నారు. అందరిలాగే ఆయనకు కూడా రోజుకి 24గంటలే ఉన్నాయని, అయినా సరే ప్రణాళికా బద్ధంగా పనులు చేసుకుంటూ, వృత్తి నిర్వహిస్తూ, అధ్యయనం సాగిస్తున్నారని అన్నారు. వయస్సు మీదపడుతున్నా సరే, శరీరాన్ని, వ్యాధులను నియంత్రించు కుంటూ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఐఎంఎ నగర కార్యదర్శి డా దాట్ల సతీష్ రాజు మాట్లాడుతూ ఇన్ని డిగ్రీలు వచ్చే తరంలో ఎవరూ చేయలేరని, అందుకే డా రామారెడ్డి తమకు స్ఫూర్తిదాయకమన్నారు. భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర పూర్వాధ్యక్షుడు పివిఎస్ కృష్ణారావు స్వాగతం పలికారు. హర్షకుమార్,ఓలేటి సత్యనారాయణ, డా సతీష్,పి.వి.ఎస్.కృష్ణా రావులను దుశ్శాలువా లతో డా రామారెడ్డి సత్కరించగా,డా.రామారెడ్డి ని కూడా వారు సత్కరించారు.

# ఎపిలో కాంగ్రెస్ బలోపేతానికి కష్టించి పనిచేయాలి..

**కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - ఏఐసీసీ అబ్జర్వర్ అంబా ప్రసాద్**
**సంఘటన్ శ్రీజాన్ అభయాన్ కార్యక్రమం - ఎఐసిసి పరిశీలకురాలు అంబా ప్రసాద్ సూచన**









**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఎఐసిసి దృష్టి సారించిందని పరిశీలకురాలు అంబా ప్రసాద్ వెల్లడించారు. స్థానిక మున్సిపల్ కాలనీలో ఉన్న డిసిసి కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ టీ.కే విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంబా ప్రసాద్ పాటు పిసిసి మహిళా విభాగం ఇన్చార్జ్, పరిశీలకురాలు అబిత, పిసిసి పరిశీలకులు రాజీవ్ రతన్,బాజ్జీ, మాజీ ఎంపీ జివి హర్షకుమార్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పార్టీని బలోపేతం చేసేందుకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా డిసిసి అధ్యక్షులను ఎంపిక చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి నిజమైన గుర్తింపు ఇవ్వడానికే ఈ విధానాన్ని ఎఐసిసి అమల్లోకి తెచ్చిందన్నారు. నాయకులు, కార్యకర్తలతో వ్యక్తిగతంగా తాము మాట్లాడిన తరువాత దాన్ని నివేదిక రూపంలో ఎఐసిసికి అందచేస్తామన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేలా పార్టీ నాయకులు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతలను తొలగించి ఆంధ్రప్రదేశ్లో మళ్లీ అధికారంలోకి తెచ్చేలా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకులనే పార్టీ ఎంపిక చేస్తుందని ఈ విషయంలో ఎటువంటి అపోహలు వద్దని సూచించారు. క్షేత్రస్థాయి నాయకుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించి నేరుగా ఎఐసిసి నాయకులతో మాట్లాడేందుకు కూడా అవకాశం కల్పించాలన్నదే కాంగ్రెస్ లోక్సభా పక్షనేత రాహుల్ గాంధీ ఉద్దేశ్యమన్నారు. అనంతరం టీకే వారికి కిరీటం, పూలమాల, దుశ్శాలువాతో ఘన సత్కారం చేసారు. ఎఐసిసి సభ్యురాలు అమర్ జహా బేగ్, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, జేటీ రామారావు, మేడవరపు భద్రం దొర, ఎస్ఎకె అర్షద్, మోతా శారద తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం ఒకరికి, ప్రిస్క్రిప్షన్ మరొక పేరు

## - కడియం ప్రభుత్వ ఆసుపత్రిలో దుస్థితి



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో దామిశెట్టి రత్న కుమారి పేరుకు బదులుగా వేరొకరి పేరుతో వైద్య పరీక్షలు, ఎక్సరే మరియు మందులు రాసారని రత్నకుమారి భర్త నాగరాజు ఆరోపించారు. మండల కేంద్రం కడియం ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిమిత్తం ఆసుపత్రికి దామిశెట్టి రత్నకుమారి వెళ్లారని ఆమె భర్త నాగరాజు తెలిపారు. అయితే సిబ్బంది నిర్లక్ష్యంతో తమ భార్య మెడికల్ ప్రిస్క్రిప్షన్ నమోదు చేయమంటే మరొకరి పేరుతో చేయించారని ఆయన ఆరోపించారు. ఎక్స్ రే మరియు రక్త పరీక్ష వివరాలు, మందులు కూడా వేరొకరి పేరు రాశారని, అదే విషయమే సిబ్బందిని నిలదీయగా వైద్యులు మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరికి బదులు వేరొకరికి వైద్యం జరిగితే బాధ్యులు ఎవరన్నారు. నిర్లక్ష్యానికి కారకులపై చర్యలు తీసుకోవాలంటూ మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేసినట్టు నాగరాజు తెలిపారు. తాసిల్దార్ వివరణ అడగగా నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు వాస్తవాలు తెలపాలని సిఫార్సు చేసినట్టు ఆయన తెలిపారు. ఇదే విషయమై ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ మాధురిని వివరణ అడగగా. రత్నకుమారి అక్టోబర్ నెలలో ఆసుపత్రి నందు జాయిన్ అయిన సమయములో ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబర్ తో ఓపీ జనరేట్ చేసి వైద్యం చేయడం జరిగినదన్నారు. మంగళవారం ఓపి జనరేషన్ సమయంలో పేషెంట్స్ ఇచ్చిన మొబైల్ నెంబర్ వేరొకరి ఆధార్ లింకు చేయడం కారణంగా వేరే వారి పేరు మీదగా ఓపీ జనరేట్ చెయ్యడం జరిగిందన్నారు. అయితే సెక్యూరిటీ గార్డ్ నిరక్ష రాస్యత కారణంగా ఓపీ కౌంటర్ నందు కనుకోమని వారికి చెప్పారని ఆమె తెలిపారు. రత్నకుమారి పేరును ఓపీ కౌంటర్ నందు సరిచేసుకోకపోవగా ఓపీ తప్పు గా ఇచ్చియున్నారనీ అభియోగం చేస్తున్నారన్నారు. . ఓపీకి సంబంధించిన వివరాలు ఏ.బి.హెచ్.ఎ మరియు ఆరోగ్యశ్రీ అధికారులకు సమర్పించామని ఆమె తెలిపారు.

# సుబ్రమణ్యస్వామికి వెండి సర్పభరణం సమర్పించిన మాటూరి దంపతులు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి హైదరాబాద్ వాస్తవ్యులు మాటూరి చంద్రశేఖర్ లక్ష్మీతులసి దంపతులు వెండి సర్పాభరణాన్ని సమర్పించినట్లు ఆలయ కమిటీసభ్యులు తెలిపారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి మాటూరి దంపతులకు సుమారు 600 గ్రాముల వెండి సర్పభరణాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో మాటూరి అభిరిషిత, ఆలయ కమిటీసభ్యులు వుల్లి బుజ్జిబాబు, కటకం సత్యనారాయణ, నీరుకొండ బాబ్జి, కోలా వీరేష్, వుల్లి కాశి,ముశిణి శ్రీను, లక్ష్మి రామకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.25లక్షలతో కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి స్వర్ణ వేలాయుధం

## 98 గ్రాముల బంగారం కొనుగోలు చేసిన బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ గ్రామంలో కొలువై ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి రూ 25 లక్షల రూపాయల వ్యయంతో స్వర్ణ వేలాయుధం తయారు చేస్తున్నట్లు విశ్వ హిందూధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బి.జె.పి నాయకులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద గల భీమా జ్యువెలరీస్ షాపులో స్వర్ణ వేలాయుధం తయారీకి 98 గ్రాముల బంగారం ను ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోరుకొండ గ్రామం ఆలయాలకు ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఈ గ్రామంలో ప్రసిద్ధి చెందిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం తో పాటు, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం చుట్టుపక్కల గ్రామాలకు ప్రసిద్ధి అని తెలిపారు. ఈ దేవాలయాన్ని పునఃప్రతిష్ట చేయడం జరిగిందని వివరించారు. ప్రతిష్ట జరిగిన రోజున ఆలయంలో అన్న దానం సందర్భంగా లక్ష రూపాయలు అంద జేసినట్లు వివరించారు. వెంటనే మాజీ ప్రెసిడెంట్ చలాంకి రూ లక్ష రూపాయలు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. లక్ష రూపాయల చెక్కుతో ఆయన తులం బంగారాన్ని కొనుగోలు చేశారని వివరించారు. స్వర్ణ వేలాయుధం తయారీకి కావలసిన ( ఒక్కొక్కటి 8 గ్రాములు చొప్పున 12 నాణేలు ) 98 గ్రాముల బంగారం కొనుగోలు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో మరో 11 తులాలు ఇస్తే మొత్తం 25 తులాల బంగారం అవుతుందని తెలిపారు. ఈ బంగారంతో స్వామివారికి స్వర్ణ వేలాయుధం తయారు చేయడం జరుగుతుందని అన్నారు. తాను మూడు నియోజకవర్గాల పరిధిలో దేవాలయాలకు కోట్లాది రూపాయల విరాళాలుగా ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**హిందూ దేవాలయాలకు కోట్లాది రూపాయలు విరాళం**

హిందూ ధర్మ పరిరక్షణ కోసం హిందూ దేవాలయాలకు తాను కోట్లాది రూపాయలు విరాళాలుగా ఇచ్చినట్లు తెలిపారు. మూడు నియోజకవర్గాల పరిధిలో గోకవరం దేవీచౌక్ అమ్మ వారికి కోటి రూపాయలతో బంగారు చేయించాలని సంకల్పం ఉందని అన్నారు. అలాగే వీర్లంక పల్లి లో అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి రూ 12 లక్షలు విరాళం, బారసాలమ్మ కళ్యాణ మండపానికి రూ 12 లక్షల విరాళం, శ్రీరంగపట్నం మోద గూడెమ్మ తల్లి షెడ్డుకు రూ 12 లక్షలు విరాళంగా ప్రకటించారు.

**సనాతన ధర్మాన్ని పాటిస్తున్న భీమా జువెలరీస్ సిబ్బంది**

భీమా జువెలరీ షాపులో బంగారం కొనుగోలు చేయడానికి కారణం ఆ షాపు యజమాని సనాతన ధర్మం పాటించే సద్బ్రాహ్మణులని తెలిపారు. షాపులో పనిచేసే సిబ్బంది కూడా నాన్ వెజ్ ముట్టుకోకుండా సాంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టుకొని వ్యాపారం నిర్వహిస్తారని తెలిపారు. జ్యోతి శాస్త్ర ప్రకారం భీమ జ్యువేలరీ వారు బంగారు నగలు తయారు చేస్తారని తెలుసుకొని ఇక్కడ నగలు తయారు చేయించేందుకు వచ్చినట్లు తెలిపారు. మంగళ సూత్రాలు, ఆభరణాలు నవరత్నాలు, జ్యోతి శాస్త్ర ప్రకారం ఏ ముహూర్తంలో చేస్తే శక్తి వస్తుందో ఆ ముహూర్త ప్రకారం భీమ జ్యువెలరీస్ వారు నగలు తయారు చేస్తారని తెలిపారు. బంగారం కొనుగోలుకు 75000 ఎక్కువ అయినప్పటికీ బీమా జ్యుయలరీ షాపులోనే బంగారం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో తాను పనిచేస్తున్నానని అన్నారు.

# అసభ్యకర కార్యకలాపాలు, లైంగిక వేధింపులకు పాల్పడితే చర్యలు కఠినం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళవారం ఉదయం అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేఖ దినోత్సవం సందర్భముగా తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ (ఐసిడిఎస్) సంయుక్తంగా స్థానిక కె.వి. స్టేట్ హోమ్, దానవాయిపేట, రాజమహేంద్రవరం నందు "ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్ ఫ్రమ్ డొమెస్టిక్ వయలెన్స్ ఆక్ట్ 2005"పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిషేధ చట్టం, 2013"పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించేందుకు చేయబడిన వివిధ అంశాలను గురించి వివరించారు. లైంగిక వేదింపులు, అసభ్యకర కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ఈ విషయాలపై ఆశా వర్కర్స్ మరియు అంగన్వాడీ వర్కర్స్ ప్యానల్ న్యాయవాదులకు మరియు పారా లీగల్ వాలంటీర్లు వివిధ సంస్థలకు అవగాహన కలిపించాలని అన్నారు, సంస్థలో లైంగిక వేధింపులు అసభ్యకర కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకునేందుకు ఆ సంస్థకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, తదితరులతో కూడిన "అంతర్గత ఫిర్యాదుల కమిటీ" ఉంటుందని తెలిపారు. పనిప్రదేశాలలో మహిళలకు ఎలాంటి లైంగిక వేధింపులు ఎదురైనా వెంటనే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని, విచారణ జరిపిన తరువాత తగు రీతిలో చర్యలు కమిటీ తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీదేవి, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.ఎన్. జ్యోతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ పి. సూర్య ప్రభావతి,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ బి.సి వెల్ఫేర్ డిపార్ట్మెంట్, లీగల్ అయిడ్ డిఫెన్స్ సర్విస్ వారు మరియు పారా లీగల్ వాలంటీర్ లు పాల్గొన్నారు.

# కలెక్టర్ మాట లెక్క చేయని గైట్ యాజమాన్యం

## విద్యార్థులను ఫీజు కడితేనే పరీక్ష అంటూ తీవ్ర ఒత్తిడి

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై.భాస్కర్, ఎన్. రాజా.

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లో 2వ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులను ఫీజు రీయంబేర్స్మెంట్ కట్టమని యాజమాన్యం ఒత్తిడి చేస్తున్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో చర్చలు జరిగిన కలెక్టర్ పరీక్షల విషయం లో ఇబ్బంది పెట్టకూడదు అని ఫీజు రీయంబేర్స్మెంట్ ప్రభుత్వం వేసే వరకూ వేచి ఉండాలని చెప్పినా జి.జి.యు ( గైట్) యాజమాన్యం తీరు విద్యార్థులను ఇబ్బంది పెట్టి కట్టించుకునే విధంగానే ఉందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్, ఎన్. రాజా విమర్శించారు. అధికారులు తక్షణమే స్పందించాలని సెమిస్టర్ ఫీజు కట్టడానికి నిన్నటితో లాస్ట్ డేట్ అని ఆ ఫీజు కట్టాలంటే ముందు ఫీజు రీయంబేర్స్మెంట్ 10000 బలవంతంగా కడితేనే సెమిస్టర్ ఫీజు కట్టాలని చెప్పి కట్టించుకున్నారని, కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థులు కలెక్టర్ గారు చెప్పినట్టు లింక్ తీస్తారు అని విద్యార్థులు నిన్నటి వరకూ వేచి చూశారని అయినా ఇప్పటికి అదే వ్యవహారం గైట్ చేస్తుందని అన్నారు. కలెక్టర్ మాట కూడా లెక్కచేయకుండా విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇవాళ ఫీజు రీయంబేర్స్మెంట్ 10,000 కట్టించుకుని 300 అదనంగా లేటె ఫీజు తో సెమిస్టర్ పరీక్ష ఫీజు కట్టించుకున్నారని రేపు సెమిస్టర్ ఫీజు కట్టాలి అంటే ముందు 10000 ఫీజు రీయంబేర్స్మెంట్ కళాశాలకు కట్టి అప్పుడు 600 తో అదనంగా లేటె ఫీజు తో సెమిస్టర్ ఫీజు కట్టాలని ఇంత అడ్డగోలుగా ఈ కళాశాల ఫీజు ల వ్యవహారం చేస్తున్న అధికారులు పట్టనట్టు ఉండటం సరికాదని విమర్శించారు. తక్షణమే అధికారులు స్పందించాలని విద్యార్థుల చేత సెమిస్టర్ ఫీజు కట్టించుకోవాలని తక్షణమే ఫీజు రీయంబేర్స్మెంట్ కడితేనే సెమిస్టర్ ఫీజు కట్టేటు వంటి లింక్ ను తొలగించాలని అన్నారు. ఇలా చేయని యెడల ఏ విద్యార్థి పరీక్షలు రాయకపోయినా ఆ బాధ్యత పూర్తిగా జి.జి.యు యాజమాన్యం అలాగే కనీసం ఈ కళాశాల ను పర్యవేక్షించకుండా ఫీజుకు విషయంలో అనేక సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులదే బాధ్యత అవుతుందని అన్నారు. సెమిస్టర్ ఫీజు కూడా యు.జి.సి నిబంధనలు ప్రకారం కాకుండా ఎక్కువ మొత్తంలో ఫీజు వసూళ్లు చేస్తుందని అన్నారు.

సినీ వాయిస్ CINEMA



# అందాల గేట్లు ఎత్తేసిన దిశాపటాని,,

రెచ్చిపోయి అందాలు ఆరబోయడం, సోకుల వల వేయడంలో బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని రూటే సపరేటు. సామజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తుండటం ఎప్పటినుంచో హ్యాబీగా పెట్టుకుంది దిశా పటానీ. రెచ్చిపోయి అందాలు ఆరబోయడం, సోకుల వల వేయడంలో బాలీవుడ్ బ్యూటీ దిశా పటాని రూటే సపరేటు. సామజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తుండటం ఎప్పటినుంచో హ్యాబీగా పెట్టుకుంది దిశా పటానీ. ఇదే బాటలో తాజాగా స్టన్నింగ్ లుక్స్ వదిలింది యంగ్ అండ్ హాట్ లేడీ దిశా పటాని. ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలు చూపిస్తూ కుర్రకారులో సెగలు పుట్టించింది. దీంతో ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. యువతకు అందాల గాలం వేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటోంది. తరచూ బికినీల్లో కనిపిస్తూ అభిమానుల మతి పోగొడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు తన ఇన్స్ స్టా వేదికగా షేర్ చేసిన కొన్ని ఫొటోస్ నెట్టింట హీటు పెంచాయి. 2016లో వచ్చిన ఎమ్మెస్ ధోనీ అన్‌టోల్డ్ లవ్‌స్టోరీ సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన దిశా పటానీ ఆ తర్వాత పలు సినిమాల్లో భాగమవుతూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. భాగీ, భారత్, మలంగ్‌లాంటి సినిమాలతో ఆమె క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. సోషల్ మీడియానే అస్త్రంగా చేసుకొని తన పాపులారిటీ పెంచుకుంటోంది దిశా. ఎప్పటికప్పుడు పరువాల విందు ఇస్తూ ఫాలోయింగ్ రెట్టింపు చేసుకుంటోంది. సామాజిక మాధ్యమాల్లో దిశా పటాని క్రేజే వేరు అని ఆమె ఫాలోవర్స్ సంఖ్య చూస్తే అర్థం చేసుకోవచ్చు. యాక్టింగ్ కంటే ఎక్కువగా గ్లామర్, ఎఫైర్ వ్యవహారాలతోనే బాగా గుర్తింపు పొందింది దిశా పటాని. బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ తో దిశా డేటింగ్ వ్యవహారం బాలీవుడ్‌లో ఎప్పటికీ హాట్ టాపికే. ఈ ఇద్దరికి సంబంధించిన ఎన్నో ఫొటోస్ ఆన్ లైన్ మాధ్యమాలపై వైరల్ అయి జనాల్లో పలు చర్చలకు తావిచ్చాయి. లోఫర్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైన దిశా పటాని.. ఇక్కడి ఆడియన్స్ పల్స్ పట్టేసింది. వెండితెరపై గ్లామర్ ట్రీట్ ఇచ్చి తెలుగు ప్రేక్షకుల మనసు దోచేసింది. మరిన్ని తెలుగు సినిమాల్లో అవకాశాలు పట్టేయాలని దిశా గట్టిగానే ప్రయత్నిస్తోంది. రీసెంట్ గా ప్రభాస్ హీరోగా వచ్చిన భారీ సినిమా ప్రాజెక్ట్ కె మూవీలో దిశా భాగమైంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో విడుదలైన ఈ సినిమా దేశవ్యాప్తంగా భారీ రేంజ్ వసూళ్లు రాబట్టింది. తాజాగా మరోసారి ప్రభాస్ కొత్త సినిమాలో ఈ బ్యూటీకి ఛాన్స్ వచ్చిందని టాక్.




రెండు రోజుల్లో రిలీజ్ కాబోతున్న 'ఆంధ్రాకింగ్ తాలుకా' సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న అంచనాలు అన్నీ ఇన్నీ కావు. గత కొన్నేళ్లుగా హిట్టు కోసం విలవిలలాడుతున్న రామ్ పోతినేనికి ఈ సినిమా సాలిడ్ హిట్టు కొట్టేలానే కనిపిస్తుంది. మహేష్ బాబు.పి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నవంబర్ 27న రిలీజ్ కాబోతుంది. రెండు రోజుల్లో రిలీజ్ కాబోతున్న 'ఆంధ్రాకింగ్ తాలుకా' సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న అంచనాలు అన్నీ ఇన్నీ కావు. గత కొన్నేళ్లుగా హిట్టు కోసం విలవిలలాడుతున్న రామ్ పోతినేనికి ఈ సినిమా సాలిడ్ హిట్టు కొట్టేలానే కనిపిస్తుంది. మహేష్ బాబు.పి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నవంబర్ 27న రిలీజ్ కాబోతుంది. ఇక తాజాగా ఈ సినిమా సెన్సార్‌ను కంప్లీట్ చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ నుంచి బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. సెన్సార్ సభ్యులు ఈ సినిమాకు U/A సర్టిఫికేట్‌ను జారీ చేశారు. అంతేకాకుండా.. ఈ సినిమా 2 గంటల 40 నిమిషాల నిడివితో రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాలో రామ్ పర్ఫార్మెన్స్ ఆయన కెరీర్‌లోనే ది బెస్ట్ అని అంటున్నారు. ఇక రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే మధ్య కెమిస్ట్రీ టెర్రిఫిక్‌గా ఉందట. మరీ ముఖ్యంగా హీరో ఫాదర్ రోల్‌కు మనం చాలా కనెక్ట్ అయిపోతాం అంట. ఇక ఉపేంద్ర రోల్ అయితే స్టాండౌట్ మూమెంట్ అట. ఆయన స్క్రీన్‌పై కనిపించిన సేపు ఒక మంచి హై ఫీలింగ్ కలుగుతుందట. ఇక విలేజ్ సీన్లతో పాటు టెంపుల్ సీన్ కూడా ఎక్స్‌ట్రార్డినరీతా ఉందట. ప్రొడక్షన్ వాల్యూస్ మాత్రం చాలా రిచ్‌గా ఉన్నాయట. మొత్తానికి సెన్సార్ నుంచి మంచి రివ్యూనే ఆంధ్రా కింగ్ తాలుకా రాబట్టింది. ఇప్పటికే ఈ సినిమాపై జనాల్లో ఫుల్ పాజిటీవ్ బజ్ క్రియేట్ అయింది. ఇక ఈ రివ్యూతో ఇప్పుడు సినిమాపై అంచనాలు డబుల్ అయ్యాయి. రామ్ పోతినేని హీరోగా నటించిన ఈ సినిమాలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాలో రామ్ పోతినేని ఒక వీరాభిమాని రోల్ చేస్తున్నాడు. ఈ మూవీలో రామ్ పోతినేని.. సాగర్ అనే రోల్ ప్లే చేస్తున్నాడు. ఉపేంద్ర కీలక రోల్ పోషిస్తున్నాడు. ఒక వీరాభిమాని కథ ఇది. అభిమానించే హీరో కోసం ఎంతవరకైనా వెళ్లే ఒక ఫ్యాన్ బాయ్ సినిమా ఇది. కాగా.. ఈ సినిమా 2 గంటల 40 నిమిషాల రన్‌టైమ్‌తో రిలీజ్ కాబోతుంది. నిజానికి.. ఈ మధ్య కాలంలో రిలీజైన మీడియం రేంజ్ సినిమాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అయితే.. ఒక హీరోకు, అభిమానికి మధ్య జరిగే కథ కావడంతో ఎంతో కొంత డ్రామా ఉండే ఉంటుంది. జనాలకు కాస్త ఎంటర్‌టైన్ చేసేలా ఉంటే మాత్రం.. రన్ టైమ్ పెద్ద సమస్యే కాదు. నిజానికి.. ఈ మధ్య కాలంలో ఏ సినిమాకు లేనంత పాజిటీవిటీ ఈ సినిమాకు ఉంది. ఈ సినిమా 2 గంటల 45 నిమిషాల రన్‌టైమ్‌తో రిలీజ్ కాబోతుంది. నిజానికి.. ఈ మధ్య కాలంలో రిలీజైన మీడియం రేంజ్ సినిమాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అయితే.. ఒక హీరోకు, అభిమానికి మధ్య జరిగే కథ కావడంతో ఎంతో కొంత డ్రామా ఉండే ఉంటుంది. జనాలకు కాస్త ఎంటర్‌టైన్ చేసేలా ఉంటే మాత్రం.. రన్ టైమ్ పెద్ద సమస్యే కాదు. నిజానికి.. ఈ మధ్య కాలంలో ఏ సినిమాకు లేనంత పాజిటీవిటీ ఈ సినిమాకు ఉంది.

క్రీడా వాయిస్

## టీ20 ప్రపంచకప్ 2026కు

# భారత జట్టు ఇదే..?

### నలుగురు ఆల్ రౌండర్లు, ఐదుగురు బౌలర్లు, ఆరుగురు బ్యాటర్లతో బరిలోకి..



**India Squad For ICC T20I World Cup** 2026: ఇప్పటికే టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పటికే పొట్టి ఫార్మాట్ లో బలమైన ముద్ర వేయాలని భారత జట్టు చూస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ కప్ సన్నాహాలను బలమైన లక్ష్యంతో ప్రారంభించాలని టీమిండియా లక్ష్యంగా పెట్టుకుంది. న్యూజిలాండ్ టీ20 సిరీస్ తోపాటు టీ20 ప్రపంచ కప్ రెండింటికీ భారత జట్టు దాదాపు ఒకే టీంతో బరిలోకి దిగనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని 15 మంది ఆటగాళ్లతో భారత జట్టు ఉండనున్నట్లు తెలుస్తోంది. సూర్యకుమార్ యాదవ్ భారత జట్టుకు నాయకత్వం వహిస్తుండగా, శుభ్‌మాన్ గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. ఇప్పటికే టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పటికే పొట్టి ఫార్మాట్ లో బలమైన ముద్ర వేయాలని భారత జట్టు చూస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ కప్ సన్నాహాలను బలమైన లక్ష్యంతో ప్రారంభించాలని టీమిండియా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సిరీస్ ఫామ్, సమతుల్యతతోపాటు వ్యూహాన్ని అంచనా వేయడానికి చాలా కీలకంగా మారింది.

**ప్రపంచ కప్‌నకు ముందు న్యూజిలాండ్‌తో సిరీస్..**

న్యూజిలాండ్ భారత గడ్డపై కఠినమైన పోటీదారుగా ఉండనుంది. ఐపీఎల్ అనుభవం కారణంగా కివీస్ ఆటగాళ్లలో చాలా మందికి స్థానిక పరిస్థితులతో పరిచయం ఉంది. గత ఏడాది భారత్‌పై టెస్ట్ సిరీస్‌లో 3-0 తేడాతో విజయం సాధించిన తర్వాత, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కివీస్‌ను తేలికగా తీసుకోడు.

# గుడ్ న్యూస్.. రోహిత్, కోహ్లీ రీఎంట్రీ.. పాండ్యా ఔట్..

### సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఇదే?

ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అన్నది అనుమానంగా ఉంది. ఒకవేళ గిల్ దూరమైతే, అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మ తిరిగి పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. నవంబర్ 26న గౌహతిలో రెండో టెస్ట్ ముగియనుండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అంటే నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది.

**రోహిత్, కోహ్లీ రీఎంట్రీ..**

ఈ సిరీస్ ద్వారా టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి వన్డే జట్టులోకి అడుగుపెట్టనున్నారు.

**హార్దిక్ పాండ్యా దూరం..**

ఆసియా కప్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్నప్పటికీ, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు.

**కెప్టెన్సీపై సందిగ్ధత..**

ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అన్నది అనుమానంగా ఉంది. ఒకవేళ గిల్ దూరమైతే, అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మ తిరిగి పగ్గాలు



చేపట్టే అవకాశం ఉంది. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు.రాబోయే టీ20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ వన్డేల నుంచి విశ్రాంతినివ్వనున్నారు.

**భారత జట్టు (అంచనా):** పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ రేసులో ఉండగా.. స్పిన్నర్లుగా కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కొనసాగే అవకాశం ఉంది. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్, బ్యాకప్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

**అంచనా జట్టు:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్/యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.

# 1000 పరుగులతో అన్‌బ్రేకబుల్ రికార్డ్..

### విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్.. కట్‌చేస్తే.. 5 ఏళ్లుగా అదృశ్యం..

టెస్ట్ ఆడే జట్ల జాబితాలో బాబర్ ఆజం, విరాట్ కోహ్లీ వంటి పెద్ద పేర్లు కూడా ఉన్నాయి. అయితే, ఈ బ్యాట్స్‌మన్ రికార్డ్ ను ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. బాబర్ ఆజం 2వ స్థానంలో ఉండగా, న్యూజిలాండ్‌కు చెందిన తుఫాన్ బ్యాట్స్‌మన్ డెవాన్ కాన్వే 3వ స్థానంలో ఉన్నాడు. టీ0 ఫార్మాట్‌లో ఎంతోమంది స్టార్లు వెలుగులోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అదృశ్యమవుతున్నారు. ప్రస్తుతం క్రికెట్ ప్రపంచం వేగంగా మార్పులకు లోనవుతోతంది. 1,000 పరుగుల అసాధ్యమైన రికార్డును కలిగి ఉన్న ఓ తెలివైన బ్యాట్స్‌మన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈ ప్లేయర్ కెరీర్ కేవలం ఐదు సంవత్సరాలలోనే ముగిసింది. ఆ ఐదు సంవత్సరాలలో, ఈ బ్యాట్స్‌మన్ బౌలర్లకు భయాన్ని చూపించాడు. 1,000 పరుగుల అద్భుతమైన ఘనతతో అతను ఇప్పటికీ గుర్తుండిపోయాడు.

**టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు..**

మనం మాట్లాడుతున్న రికార్డు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు. టెస్ట్ ఆడే జట్ల జాబితాలో బాబర్ ఆజం, విరాట్ కోహ్లీ వంటి పెద్ద పేర్లు కూడా ఉన్నాయి. అయితే, ఈ బ్యాట్స్‌మన్ రికార్డ్ ను ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. బాబర్ ఆజం 2వ స్థానంలో ఉండగా, న్యూజిలాండ్‌కు చెందిన తుఫాన్ బ్యాట్స్‌మన్ డెవాన్ కాన్వే 3వ స్థానంలో ఉన్నాడు.

**ఈ రికార్డుకు రారాజు ఎవరు?**

మనం మాట్లాడుతున్న బ్యాట్స్‌మన్ ఇంగ్లాండ్‌కు చెందిన డేవిడ్ మలన్. మీరు ఆ పేరు విని ఉండవచ్చు. మలన్ కేవలం 24 ఇన్నింగ్స్‌లలోనే అత్యంత వేగంగా 1,000 పరుగులు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. ఈ మైలురాయిని చాలా తక్కువ ఇన్నింగ్స్ ల్లోనే చేరుకున్నాడు. బాబర్ అజామ్ ఈ ఘనతను సాధించాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com